
అభ్యుదయం

The Pride of Telugu national daily

RNI: TEL TEL /2019/12836



Wanted Reporters

తెలుగు రాష్ట్రాల్లో నియోజక వర్గాల వారిగా విలేఖరులు కావలెను

తెలంగాణ :- 9700026263

ఆంధ్రప్రదేశ్:- 9885426263

పబ్లిషర్ :ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ శుక్రవారం 23-10- 2026 సంపుటి : 6 సంచిక : 249 ఎడిటర్ : ఆనంద్ రావు పేజీలు : 8 వెల : 3-00

సీజేపీ నిరసన పిలుపుతో నాకు సంబంధం లేదు: నేహా బోరా



- పోలీసులు నిర్బంధంలోకి ప్రెసిడెంట్ నేహా బోరా
- నేహా ఇచ్చిన పిలుపులో హింసకు పాల్పడాలన్న ఎలాంటి ఉద్దేశంలేదు
- ఈ నెల 18న స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్(ఎస్ఈఎం) ఆమెకు నోటీసు జారీ
- పాలన మార్పుపై వాదోపవాదాలు..

2లో

టీడీపీకి షాక్..

వైసీపీలో చేరిన మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి

- జగన్ సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్న మాజీ ఎమ్మెల్యే
- 40 ఏళ్ల సేవకు తెలుగుదేశం పార్టీలో అవమానాలే ఎదురయ్యాయని ఆవేదన



2లో



సింగరేణిని ప్రైవేటీకరిస్తే

బీఆర్ఎస్ ఊరుకోబోదు..

కార్మికుల హక్కుల కోసం రాజీలేని పోరాటం అన్యాయం జరిగితే సహించబోం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కోల్‌బెల్ట్ ఏరియా ముఖ్యనేతలతో సమావేశం సింగరేణి గర్జన విజయంపై అభినందనలు

మిగతా 2లో

హైదరాబాద్, **అభ్యుదయం**

'తెలంగాణ కొంగుబంగారం సింగరేణిని ప్రైవేటీకరిస్తే ఎట్టి పరిస్థితుల్లో బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోబోదు.. సంస్థను బలహీనపరిచే దిశగా అడుగులేస్తున్న కాంగ్రెస్ సర్కార్ కుట్రలను అడ్డుకుంటాం.. ప్రభుత్వ పెద్దల అవినీతి నుంచి కాపాడుకుంటాం' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో హెచ్చరించారు. కార్మికుల సంక్షేమంపై రాజీపడే ప్రసక్తేలేదని, వారి హక్కుల కోసం బీఆర్ఎస్ నిరంతర పోరాటం చేస్తుందని ప్రకటించారు. గురువారం తెలంగాణ భవన్‌లో కోల్‌బెల్ట్ ఏరియా బీఆర్ఎస్ ముఖ్యనేతలు, టీబీజీకేఎస్ గౌరవాధ్యక్షుడు కొప్పుల ఈశ్వర్, అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తదితరులతో కేటీఆర్ సమావేశమయ్యారు.గోదావరిఖనిలో కార్మిక గర్జనను విజయవంతం చేసిన పార్టీ నేతలు, కార్యకర్తలను అభినందించారు. భవిష్యత్‌లోనూ ఇదే స్ఫూర్తితో ముందుకెళ్లాలని కోరారు. అనంతరం సింగరేణిలో ప్రస్తుత పరిస్థితులు, ప్రభు త్వం అనుసరిస్తున్న అస్తవ్యస్త విధానాలు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు,

మిగతా 2లో

ప్రకృతితో ఘర్షణ వద్దు..

విపత్తులను తప్పించలేం

-మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు



హైదరాబాద్, **అభ్యుదయం**: ప్రకృతితో సామరస్యంగా జీవించడం అత్యంత ఆవశ్యకమని, ప్రకృతి వైపరీత్యాలను నివారించడం సాధ్యం కాదని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన 'అలయ్ బలయ్' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన గుర్తుచేశారు.

- మిగతా 2లో



కొమురం భీం ఆశయాలను కొనసాగించాలి

- ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవ పరిరక్షణకు ఐక్యంగా పోరాడాలిలి
- దుమ్ముగూడెంలో కొమురం భీం విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి సీతక్కలి
- కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు, పెద్ద సంఖ్యలో ఆదివాసీలు

లిదుమ్ముగూడెం, **అభ్యుదయం**

ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవం, అస్తిత్వం కోసం ప్రాణత్యాగం చేసిన గిరిజన పోరాట యోధుడు కొమురం భీం ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పిలుపునిచ్చారు. గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెంలో ఏర్పాటు చేసిన కొమురం భీం విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు, ఆదివాసీ సంఘాల నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి, 'జల్, జంగల్, జమీన్' నినాదంతో ఆదివాసీల హక్కుల సాధనకు కొమురం భీం చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ఆదివాసీ సమాజానికి కొమురం

- మిగతా 2లో పేజీలో



కాకినాడ జిల్లా కత్తిపూడి వద్ద

ఘోర రోడ్డు ప్రమాదం

-పాదయాత్రగా వెళ్తున్న భవానీ భక్తులపైకి దూసుకెళ్లిన స్కార్పియో

-ప్రమాదంలో నలుగురు భక్తులు అక్కడికక్కడే మృతి


కాకినాడ, అభ్యుదయం: కాకినాడ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న భవానీ మాలధారులపైకి ఓ స్కార్పియో వాహనం దూసుకెళ్లడంతో నలుగురు భక్తులు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. కత్తిపూడి మండలం రవికంపాడు జంక్షన్ సమీపంలో జరిగిన ఈ దుర్ఘటనలో మరో

మిగతా 2లో

12లక్షల ఎకరాల్లో పంట నష్టం

కాంగ్రెస్ మొద్దునిద్ర నీరో చక్రవర్తిలా ముఖ్యమంత్రి రేవంత్ తీరు

- రాష్ట్రంలో కరువు తాండవిస్తున్నా..
- తక్షణమే కరువు మండలాలు ప్రకటించాలి
- దేవాదుల, కల్వకుర్తి మోటర్లు 24గంటలు నడుపాలి
- అధికారులపై చిందులేస్తే రైతుల బాధలు తీరవు
- సీఎం, విద్యుత్ శాఖ మంత్రిని సస్పెండ్ చేయాలి
- రైతు కూలీలకు రూ.12వేల సాయం ఇవ్వాలి



గజ్వేల్, **అభ్యుదయం** కాంగ్రెస్ సర్కార్ వైఫల్యంతో 12 లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయి రైతులు కన్నీరు పెడుతుంటే ఈ ప్రభుత్వం మొద్దు నిద్రపోతున్నదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఇది ప్రకృతి తెచ్చిన కరువు కాదని ముమ్మాటికీ కాంగ్రెస్ తెచ్చిన కరువేనని మండిపడ్డారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం బూరుగుపల్లిలో గురువారం ఎండిన వరి పొలాలను రైతులతో కలిసి హరీశ్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు సాగు చేసిన పంటలు, ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం విలేకరుల సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. రోమ్ నగరం తగులబడుతుంటే

మిగతా 2లో



రష్యా ఉక్రెయిన్ యుద్ధం ముగిసిపోవాలి:

శాంతిస్థాపనకే భారత్ మద్దతు

ప్రజాస్వామ్య విలువలను మరింత బలోపేతం

2లో

భారత్, పోలండ్ మధ్య ఆర్థిక సహకారం మరింత బలోపేతం

సింగరేణిని ప్రైవేటీకరిస్తే బీఆర్ఎస్ ఊరుకోబోదు..

సంస్థ భవిష్యత్‌పై చర్చించారు. బీఆర్ఎస్ అనుబంధ సంఘం టీబీజీకేఎస్ ఐ లోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు, భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. గని కార్మికుల హక్కుల సాధన, సంస్థ పరిరక్షణకు పోరాటానికి సిద్ధంకావాలని పిలుపునిచ్చారు. ఇటీవలి సభలో ప్రస్తావించిన సంస్థ ఆర్థిక వ్యవహారాలు, బొగ్గు ఉత్పత్తి తగ్గుదల, టెండర్లలో అక్రమాల ఆరోపణలు, సంస్థకు రావాల్సిన నిధులు తదితర అంశాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. సమన్వయంతో గుర్తింపు సంఘం ఎన్నికల్లో సత్తాచాటాలని కోరారు. కేసీఆర్ కడుపులో పెట్టుకొని చూసుకున్న సింగరేణి కార్మికులకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకొనే ప్రసక్తిలేదని కేటీఆర్ తేల్చిచెప్పారు.

బీజేపీ సర్కార్ వైఖరిని ప్రశ్నించాలి

సింగరేణికి అన్యాయం చేస్తున్న రాష్ట్రంలోని కాంగ్రెస్, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాలను గట్టిగా నిలదీయాలని కేటీఆర్ సూచించారు. రెండు ప్రభుత్వాలు చేస్తున్న అన్యాయాన్ని కార్మిక కుటుంబాలకు విడమరచి చెప్పాలని కోరారు. బీఆర్ఎస్ పాలనలో కార్మికుల సంక్షేమానికి తీసుకున్న చర్యలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని స్పష్టంచేశారు. కార్మికులకు లాభాల వాటా, ఇచ్చిన వారసత్వ ఉద్యోగాలు, మెడికల్ బోర్డుల నిర్వహణ, కార్మిక కుటుంబాలకు కల్పించిన వైద్య సదుపాయాల గురించి వివరించాలని సూచించారు. కార్మికులకు రావాల్సిన లాభాల వాటా, పండుగల బోనస్, ఇతర ప్రయోజనాల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రశ్నించాలని, కార్మికుల హకుల సాధన కోసం క్షేత్రస్థాయిలో నిరంతరం అందుబాటులో ఉండాలని విజ్ఞప్తి చేశారు. చిత్తశుద్ధితో పనిచేసినప్పుడే ప్రజల్లో విశ్వసనీయత పెరుగుతుందని పునరుద్ఘాటించారు.

ఎన్నికలు ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి

సింగరేణి కార్మిక సంఘం ఎన్నికలు ఎదురొనేందుకు బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని సమావేశంలో చర్చించారు. సింగరేణి ప్రాంతంలో పార్టీని మరింత బలోపేతం చేయడంతోపాటు కార్మికులకు అండగా ఉండాలని కేటీఆర్ సూచించారు. కాంగ్రెస్ పాలనలో ఎదురవుతున్న సమస్యల నేపథ్యంలో కార్మికులు, సింగరేణి ప్రాంత ప్రజల్లో బీఆర్ఎస్‌కు ఆదరణ పెరుగుతున్నదని సమావేశంలో పాల్గొన్న నాయకులు అభిప్రాయపడ్డారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన కార్మిక సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు గుర్తుచేసుకుంటున్నామని వివరించారు. సంస్థ పరిరక్షణ, కార్మికుల హకుల సాధన, సంక్షేమ కార్యక్రమాల పునరుద్ధరణ, టీబీజీకేఎస్ బలోపేతం లక్ష్యం గా రానున్న



రోజుల్లో సమన్వయంతో ముందుకు సాగాలని నిర్ణయించారు. కార్మికులకు అండగా ఉంటూ కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాల వైఖరిని ఎండగడుతామని బీఆర్ఎస్ నాయకులు స్పష్టంచేశారు.
సమావేశంలో కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు కోలేటి దామోదర్, చిరుమల్ల రాకేశ్, నాయకులు కౌశికహరి, విజయారెడ్డి, సమ్మయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగిసిపోవాలి: ప్రధాని మోదీ

రష్యా-ఉక్రెయిన్ యుద్ధంతో పాటు పశ్చిమాసియాలో నెలకొన్న సంక్షోభం కూడా త్వరగా ముగిసిపోవాలని కోరుకుంటున్నామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. శాంతిస్థాపనకే భారత్ మద్దతు ఇస్తుందని ఆయన స్పష్టం చేశారు. పోలండ్ ప్రధాని డొనాల్డ్ ?టస్క్?తో కలిసి గురువారం ఢిల్లీలో మీడియా సమావేశంలో మోదీ మాట్లాడారు. ప్రజాస్వామ్య విలువలపై భారత్, పోలండ్ దేశాలకు నమ్మకం ఉందన్నారు. ఆ ప్రజాస్వామ్య విలువలను మరింత బలోపేతం చేయడానికి అంతర్జాతీయ వ్యవస్థల్లో సంస్కరణలు అవసరమన్నారు. భారత్, యూరోపియన్ యూనియన్ మధ్య కుదిరిన స్వేచ్ఛాయుత వాణిజ్య ఒప్పందం అద్భుతమని కొనియాడారు. భారత్, పోలండ్ మధ్య ఆర్థిక సహకారం మరింత బలోపేతం అయ్యేలా ఆ ఒప్పందం సహకరిస్తుందన్నారు. అలాగే రక్షణ, అంతరిక్షం, న్యూక్లియర్ ఎనర్జీ రంగాల్లోనూ సహకారాన్ని బలోపేతం చేసుకునేందుకు భారత్, పోలండ్ ఒప్పందం చేసుకున్నాయని ప్రధాని తెలిపారు.

టస్క్‌పై మోదీ అభినందనలు..

ప్రపంచం నేడు సందిగ్ధంలో ఉందని, అలాంటి సమయంలో వృద్ధి, టెక్నాలజీ, ఇన్నొవేషన్?కు ప్రధాన కేంద్రాలుగా భారత్, పోలండ్ ఎదుగుతున్నాయని మోదీ అన్నారు. పోలండ్ జీడీపీ ట్రిలియన్ దాటిందని, ఇందుకు ఆ దేశ ప్రధాని టస్క్?ను అభినందిస్తున్నానని ఆయన చెప్పారు. భారత్ కూడా గత త్రైమాసికంలో 7.8 శాతం వృద్ధి రేటు నమోదు చేసిందన్నారు.

పోలండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్ మాట్లాడుతూ.. భారత్, పోలండ్ మధ్య ద్వైపాక్షిక బంధంపై ప్రశంసలు కురి పించారు. ద్వైపాక్షిక సంబంధాలు మరింత మెరుగవ డానికి రెండు దేశాలూ మరింతగా సహకరించు కుంటాయన్నారు. శాటిలైట్లు, డ్రోన్ల రంగాల్లో ఆ రెండు దేశాల మధ్య సహకారం.. ప్రపంచ దేశాలు రాజకీయ ఉద్రిక్తతలు, సంక్షోభాలను తగ్గించుకునేందుకు సాయం చేసిందన్నారు.

టీడీపీకి షాక్..

వైసీపీలో చేరిన మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి

తాడేపల్లి, టీడీపీకి శ్రీకాకుళం జిల్లాలో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీ సీనియర్ నాయకురాలు, మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి వైసీపీలో చేరారు. గురువారం తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధినేత జగన్ ఆమెకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. లక్ష్మీదేవితో పాటు ఆమె అనుచరులు కూడా పెద్ద సంఖ్యలో వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా గుండ లక్ష్మీదేవి మాట్లాడుతూ 40 ఏళ్లుగా తమ కుటుంబం టీడీపీకి సేవలందించిందని, కానీ చివరకు తీవ్ర అవమానాలే ఎదురయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసినా అన్నీ కోల్పోయామని వాపోయారు. తన భర్త, దివంగత నేత, మాజీ మంత్రి గుండ అప్పల సూర్యనారాయణ పార్టీలో అవమానాలు ఎదుర్కొన్నారంటూ ఆమె భావోద్వేగానికి గురయ్యారు. తన భర్త అనారోగ్యంతో ఉన్నప్పుడు కనీసం పరామర్శించేందుకు కూడా టీడీపీ అధినేత రాలేదని ఆమె విమర్శించారు. తన భర్త విగ్రహాన్ని శ్రీకాకుళంలో ఏర్పాటు చేయాలని ప్రయత్నిస్తే, స్థానిక టీడీపీ నేతలు అడ్డుకున్నారని, విగ్రహం కోసం నిర్మించిన దిమ్మెలను కూడా ధ్వంసం చేశారని గుండ లక్ష్మీదేవి తీవ్ర ఆరోపణలు చేశారు.
ఈ విషయాన్ని పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లినా ఎవరూ పట్టించుకోలేదని, అందుకే ఎంతో బాధతో పార్టీని వీడాల్సి వచ్చిందని స్పష్టం చేశారు. 2024 ఎన్నికల్లో టికెట్ నిరాకరించినా పార్టీలోనే కొనసాగామని, అయినా తమను దూరం పెట్టారని అన్నారు.
ఇటీవల శ్రీకాకుళం మేయర్ పదవిని ఆమె ఆశించగా, పొత్తులో భాగంగా ఆ పదవిని జనసేనకు కేటాయించడంతో పరిణామాలు వేగంగా మారాయి. ఈ నేపథ్యంలోనే మంత్రి ధర్మాన ప్రసాదరావు, ఇతర వైసీపీ నేతలు ఆమెను పార్టీలోకి ఆహ్వానించినట్లు సమాచారం. కూటమి పాలనలో ప్రజలు కష్టాలు పడుతున్నారని, వారికి మంచి చేయాలనే లక్ష్యంతోనే వైసీపీలో చేరానని లక్ష్మీదేవి తెలిపారు. ఏ పార్టీలో ఉన్నా నిబద్ధతతో పనిచేశానని, వైసీపీలో కూడా జగన్ నాయకత్వంలో అదే నిబద్ధతతో పనిచేస్తానని ఆమె పేర్కొన్నారు.

కాకినాడ జిల్లా కత్తిపూడి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు.వివరాల్లోకి వెళ్తే.. విజయనగరం జిల్లాకు చెందిన కొందరు భవానీ భక్తులు విజయవాడ కనకదుర్గమ్మ దర్శనం కోసం బస్సులో బయలుదేరారు. మార్గమధ్యంలో బస్సులో సాంకేతిక లోపం తలెత్తడంతో వాహనాన్ని రోడ్డు పక్కన నిలిపివేశారు. ఈ క్రమంలో టీ తాగేందుకు సమీపంలోని హోటల్‌కు భక్తులు నడుచుకుంటూ వెళు ్తండగా వెనుక నుంచి అతివేగంగా వచ్చిన ఓ స్కార్పియో వాహనం అదుపుతప్పి వారిపైకి దూసుకెళ్లింది.ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండటంతో నలుగురు భక్తులు ఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి, తీవ్రంగా గాయపడిన ఇద్దరిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

భవానీ భక్తుల మృతిపై సీఎం విచారం:

కాకినాడ జిల్లా కత్తిపూడి వద్ద భవానీ దీక్షలో ఉన్న నలుగురు రోడ్డు ప్రమాదంలో మృతి చెందటంపై సీఎం చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. విజయవాడ కనకదుర్గ అమ్మవారి ఆలయానికి దర్శనం కోసం కాలినడకన వస్తున్న భవానీ భక్తులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందటం అత్యంత బాధాకరమని సీఎం అన్నారు. మృతుల కుటుంబాలకు సీఎం ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

12లక్షల ఎకరాల్లో పంట నష్టం

నీరో చక్రవర్తి ఫిడేలు వాయించినట్టు రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. ఎల్ నినో వస్తుందని శాస్త్రవేత్తలు, వ్యవసాయ నిపుణులు ముందే చెప్పినా ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోవడంలో విఫలమైందని ఆగ్రహం వ్యక్తంచేశారు. బొగ్గు నిల్వలు, విద్యుత్ కొనుగోళ్లు చేయకుండా చేతులు కాలాక అధికారులపై చిందులేస్తే రైతుల బాధలు తీరవంటూ నిప్పులుచెరిగారు.ఆ అధికారులను కాదు.. అసమర్థ సీఎం, విద్యుత్ శాఖ మంత్రిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. పొరుగున మహారాష్ట్ర ప్రభుత్వం రైతులకు తక్షణ సాయంగా ఎకరాకు రూ.5వేలు విడుదల చేసిందని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కరువు మండలాలను ప్రకటించిందని, మరికొన్ని రాష్ట్రాలు తాగునీటి ప్రత్యామ్నాయ ఏర్పాట్ల కోసం కలెక్టర్లకు నిధులు విడుదల చేశాయని హరీశ్‌రావు తెలిపారు. కానీ, తెలంగాణ ప్రభుత్వం ఇప్పటివరకు కరువు మండలాలు ప్రకటించలేదని మండిపడ్డారు. సమస్య నెత్తిమీదికి వచ్చాక నిన్న యాదాద్రి ఐదో యూనిట్‌ను సింక్రనైజ్ చేశారని, ఈ పని ముందే చేసి ఉంటే పంటలు ఎండేవి కావని పేర్కొన్నారు. తక్షణమే రాష్ట్రంలో కరువు మండలాలను ప్రకటించి ఎండిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలని, రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రూ.12వేలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కరువు కాలంలో ప్రజలపై రూ. 5,420కోట్ల కరెంట్ బిల్లుల భారం, ఆర్టీసీ చార్జీల పెంపు దుర్మార్గమని, పెంచిన చార్జీలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

సాగునీళ్లు, కరెంట్ ఇవ్వడంలో ఘోర వైఫల్యం

కొందామంటే కరెంట్ దొరుకడం లేదు, నీళ్లను కొనలేమని మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డి ముందస్తుగా పీపీఏలు చేసుకొని బొగ్గు నిల్వలు సమకూర్చితే ఇవాళ రైతులకు ఈ పరిస్థితి వచ్చేదా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. రేవంత్‌వి బీద అరుపులని, కరోనా కాలంలో కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు ధైర్యం చెప్పి తామున్నామనే విశ్వాసం కల్పించారని గుర్తుచేశారు. కరోనా విపత్తులో కోటి టన్నుల పంట పండిస్తే ఎల్ నినో సాకుతో రేవంత్‌రెడ్డి క్రాప్ హాలిడే ప్రకటించి రైతులను శిక్షిస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్‌కు పేరు వస్తుందనే అక్కసుతో కన్నెపల్లి మోటర్లు ఆన్ చేయకుండా, దేవాదుల, కల్వకుర్తి మోటర్లను 24గంటలు నడుపకుండా సాగునీటి కరువు సృష్టించారని విమర్శించారు. ఇవాళ సీఎం సొంత జిల్లా పాలమూరు కరువుకు ఎల్ నినో కారణం కాదని రేవంత్‌రెడ్డి పాలనా వైఫల్యమే కారణమని నిప్పులు చెరిగారు.
కన్నెపల్లి, దేవాదుల కల్వకుర్తి మోటర్లను తక్షణమే 24గంటల పాటు నడిపించాలని డిమాండ్ చేశారు. తాగునీటి ఎద్దడి నివారణకు కలెక్టర్లకు నిధులు ఇచ్చి ఎమ్మెల్యేలు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లను భాగస్వాములను చేయాలని కోరారు. సమావేశంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవరెడ్డి, బీఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతితో ఘర్షణ వద్దు.. విపత్తులను తప్పించలేం

రాజకీయాలకు అతీతంగా ప్రజల మధ్య ఐక్యతను, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించే గొప్ప వేదిక 'అలయ్ బలయ్' అని ఆయన కొనియాడారు. ప్రతి సంవత్సరం దసరా పండుగ అనంతరం హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ సారథ్యంలో ఈ సాంస్కృతిక సమ్మేళనం జరుగుతోంది. ఈ వేడుకలో బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఐ, సీపీఎం సహా పలు రాజకీయ పార్టీల నేతలు పాల్గొని సమైక్యతను చాటారు. తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, పంజాబ్ గవర్నర్ గులాబ్ చంద్ కటారియా, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ, లౌకిక దేశంలో ఏ మతాన్ని, పండుగను తక్కువ చేసి చూడకూడదని పేర్కొన్నారు.
'వికసిత్ భారత్' సాధనను దేశ ప్రజలందరూ తమ ఉమ్మడి జాతీయ లక్ష్యంగా మలుచుకోవాలని బండారు దత్తాత్రేయ పిలుపునిచ్చారు. కులమతాలకు, రాజకీయాలకు, ప్రాంతీయ భేదాలకు అతీతంగా ఈ కార్యక్రమం నిలుస్తుందని అలయ్ బలయ్ ఫౌండేషన్ చైర్‌పర్సన్, దత్తాత్రేయ కుమార్తె బండారు విజయలక్ష్మి తెలిపారు.
నషా ముక్త్ భారత్ - వికసిత్ భారత్' (మత్తుపదార్థాల రహిత - అభివృద్ధి చెందిన భారతదేశం) అనే ఇతివృత్తంతో ఈ ఏడాది అలయ్ బలయ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకలో తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే జానపద కళారూపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి ఆహూతులను అలరించాయి.

సీజేపీ నిరసన పిలుపుతో నాకు సంబంధం లేదు: నేహా బోరా



కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) నిరసనల పిలుపుతో తనకు ఎలాంటి సంబంధం లేదని ఆల్‌ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్(ఏఐఎస్ఏ) ప్రెసిడెంట్ నేహా బోరా గురువారం ఢిల్లీ హైకోర్టుకు చెప్పారు. ఈనెల 16న మండి హౌస్?కు ప్రదర్శనగా వెళ్తుండగా నేహాను పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్న విషయం తెలిసిందే. తర్వాతి రోజు ఆమెను విడుదల చేశారు. అయితే ఈ నెల 18న స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్(ఎస్ఈఎం) ఆమెకు నోటీసు జారీ చేశారు. నిషేధం ఉన్నప్పటికీ జంతర్ మంతర్ వైపు వెళ్లేందుకు నేహా ప్రయత్నించి శాంతిభద్రతలకు విఘాతం కలిగించారని ఆ నోటీసులో పేర్కొన్నారు. ఆ నోటీసుపై హైకోర్టులో నేహా సవాలు చేశారు. ఆమె పిటిషన్?ను హైకోర్టు గురువారం విచారించింది.నేహా తరఫున ఆమె అడ్వకేట్ గోపాల్ శంకర నారాయణన్ వాదనలు వినిపించారు. నేహా ఏ నేరమూ చేయలేదని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఎలాంటి కార్యకలాపాలకూ పాల్పడలేదని చెప్పారు. మండి హౌస్?కు చేరుకున్న తర్వాత నేహాను పోలీసులు 10 నుంచి 15 నిమిషాల పాటు నిర్బంధించారని తెలిపారు. ఈ నెల 15న సాయంత్రం 5:00 గంటలకు కలుస్తానని నేహా ఇచ్చిన పిలుపులో హింసకు పాల్పడాలన్న ఎలాంటి ఉద్దేశంలేదని పేర్కొన్నారు. శాంతికి విఘాతం కలిగించాలన్న ఉద్దేశం కూడా ఆమెకు లేదన్నారు.

పాలన మార్పుపై వాదోపవాదాలు..

ఢిల్లీ పోలీసులు, కేంద్రం తరఫున అదనపు సొలిసిటర్ జనరల్(ఏఎస్?జీ) చేతన్ శర్మ వాదిస్తూ.. హింసాత్మక ఘటనలో నేహా హస్తం ఉందన్నారు. పోలీసుల ఆదేశాలను ఆమె ఉల్లంఘించిం దన్నారు. అలాగే బంగ్లాదేశ్, నేపాల్‌లో జరిగినట్లు భారత్?లోనూ పాలన మార్పు జరగాలని నేహా పిలుపునిచ్చారని పేర్కొన్నారు. ఆందోళనలు, హింస ద్వారా పాలన మార్పు జరగదని, అది కేవలం ఓట్లతోనే జరిగే ప్రక్రియ అన్నారు. కాగా.. ఇరుపక్షాల వాదనలు విన్న హైకోర్టు.. ఈ నెల 23కు తీర్పును రిజర్వ్ చేసింది. అలాగే రూ.10 వేల పర్సనల్ బాండ్ ఇవ్వాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించబోనని హామీ ఇవ్వాలని నేహాను హైకోర్టు ఆదేశించింది.

కొమురం భీం ఆశయాలను కొనసాగించాలి

భీం ఒక దిక్సూచి అని, ఆయన పోరాట స్ఫూర్తి భావితరాలకు మార్గదర్శకమని పేర్కొన్నారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్, కొమురం భీం, బిర్సా ముండా, మహాత్మా జ్యోతిరావు పూలే వంటి మహనీయులు సామాజిక న్యాయం, సమానత్వం కోసం చేసిన పోరాటాలు సమాజంలో విప్లవాత్మక మార్పులకు పునాదులు వేశాయని తెలిపారు. వారి త్యాగాలను స్మరించుకోవడమే కాకుండా ఆశయాలను ఆచరణలో పెట్టినప్పుడే నిజమైన నివాళి అర్పించినట్లవుతుందన్నారు.ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, రిజర్వేషన్లు, చట్టపరమైన రక్షణలను కాపాడుకో వాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మంత్రి స్పష్టం చేశారు. ఆదివాసీ సమాజం ఐక్యంగా ఉంటూ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని సూచించారు. పరస్పర సహకారం, ఐక్యతతోనే సామా జికంగా, ఆర్థికంగా మరింత అభివృద్ధి సాధించవచ్చని పేర్కొ న్నారు.ఆదివాసీల పోరాటాలకు దేశ చరిత్రలో ప్రత్యేక స్థానం ఉందని, అణచివేతకు వ్యతిరేకంగా వారు సాగించిన ఉద్యమాలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. కొమురం భీం విగ్రహావిష్కం ణకు ఆదివాసీలు పెద్ద సంఖ్యలో తరలిరావడం అభినందనీయమన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ హక్కులు, ఆత్మగౌరవాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. చివరగా 'జై కొమురం భీం' అంటూ నినదించారు.

రిజర్వాయర్లకు నీటిని తరలించి చూపిస్తాం..

మంత్రి జూపల్లి సవాల్‌ను స్వీకరిస్తున్న: సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

నాగర్ కర్నూల్ జిల్లాలోని కుడికిళ్ల సమీపంలో అడ్డంకిగా ఉన్న తుండు కట్టను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. నీళ్లు ఇక్కడిదాకా వచ్చి ఆగినయి. ఈ తండు తీసేస్తే నీళ్లు పోతయి.. ఎన్ని రోజుల్లో పోతయని మీకు సందేహాలుంటే ఎస్టిమే ట్ చేయించి మాకివ్వండి.. రేపు ఎస్టిమేట్ మొదలుపెట్టండి. మీరు రండి.. అందరం కలిసి మిషన్లు పెట్టి ఈ తండు పని చేసేద్దాం. ఈమాత్రం పని చేయడానికి మీకు చేతకాదా..? మరి మూడున్నరేండ్లలో కేసీఆర్ ఎట్లా చేసిండన్నారు.70 టీఎంసీల సామర్థ్యం ఉండే 5 రిజర్వాయర్లు కట్టిండు. 27వేల ఎకరాల భూసేకరణ చేసిండు. రూ.35 వేల కోట్లు ఖర్చు పెట్టి సర్జ్‌పూల్స్, పంప్‌హౌస్‌లు, మోటార్లు, కరెంట్ లైన్లు మొత్తం పూర్తి చేసిండన్నారు. 31 కిలోమీటర్ల ట్విన్ టన్నెల్స్ తవ్వించిండన్నారు.పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా రిజర్వాయర్లకు నీటిని తరలించి చూపిస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చేత కాకపోతే మాకు అప్పగించాలని.. ఒకవేళ నీళ్లు తరలించకపోతే నాలుక కోసుకొని ఇంకోసారి నీళ్ల గురించి మాట్లాడనన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు చేసిన సవాల్‌ను స్వీకరిస్తున్నా. సాంకేతిక అంశాలను పరిగణనలోకి తీసుకుని, రెండు పంపుల సామర్థ్యానికి సరిపడా కట్టను తొలగిస్తే గ్రావిటీ ద్వారా ఏదుల, వట్టెం, కర్వెన రిజర్వాయర్లకు నీటిని తరలించవచ్చు. మంత్రి కృష్ణారావు వెటకారపు వ్యాఖ్యలు మానుకుని, రైతులకు నీళ్లెలా అందించాలనే దానిపై దృష్టి పెట్టాలని హితవు పలికారు.

పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా రిజర్వాయర్లకు నీటిని తరలించి చూపిస్తాం

కాంగ్రెస్ ప్రభుత్వానికి చేత కాకపోతే మాకు అప్పగించండి

ఒకవేళ నీళ్లు తరలించకపోతే నాలుక కోసుకొని ఇంకోసారి నీళ్ల గురించి మాట్లాడను

మంత్రి జూపల్లి కృష్ణారావు చేసిన సవాల్‌ను స్వీకరిస్తున్నా

సాంకేతిక అంశాలను పరిగణనలోకి తీసుకుని, రెండు పంపుల సామర్థ్యానికి సరిపడా కట్టను తొలగిస్తే గ్రావిటీ ద్వారా ఏదుల, వట్టెం, కర్వెన రిజర్వాయర్లకు నీటిని



తరలించవచ్చు మంత్రి కృష్ణారావు వెటకారపు వ్యాఖ్యలు మానుకుని, రైతులకు నీళ్లెలా అందించాలనే దానిపై దృష్టి పెట్టాలి

-- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

కుడికిళ్ల సమీపంలో అడ్డంకిగా ఉన్న తుండు కట్టను పరిశీలించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

ఏపీలో మున్సిపల్ ఎన్నికలకు తాత్కాలిక బ్రేక్



అమరావతి : ఏపీలో మున్సిపల్ ఎన్నికలకు తాత్కాలిక బ్రేక్ వేస్తూ రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా 13 మున్సిపల్ కార్పొరేషన్లు, 87 మున్సిపాలిటీలు, నగర పంచాయతీలతో కలిపి మొత్తం 100 పట్టణ స్థానిక సంస్థల్లో ఎన్నికల తదుపరి ప్రక్రియను తాత్కాలికంగా నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి ఆదేశాలు వెలువడే వరకు ఎన్నికల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లవద్దని స్పష్టం చేసింది.మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల సందర్భంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలు, నామినేషన్ల దాఖలుకు అడ్డంకులు ఎదురయ్యాయన్న ఫిర్యాదులపై సుప్రీంకోర్టు బుధవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఎస్ఈసీ తాజా ఉత్తర్వులు వెలువరించింది.హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్న 19 ప్రాంతాలపై ప్రధానంగా దృష్టి సారించినప్పటికీ, తాజా నిర్ణయంతో రాష్ట్రంలోని మొత్తం 100 పట్టణ స్థానిక సంస్థల్లో ఎన్నికల తదుపరి ప్రక్రియ నిలిచిపోయింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఈ నెల 25వ తేదీ వరకు పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాను ప్రకటించకూడదని ఎస్ఈసీ అధికారులను ఆదేశించింది. హింస, శాంతిభద్రతల సమస్యల కారణంగా నామినేషన్లు దాఖ చేయలేకపోయిన అభ్యర్థుల ఫిర్యాదులను ఆధారాలతో సహా పరిశీలించాలని సూచించింది.

హైదరాబాద్ -- విజయవాడ జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్

హైదరాబాద్ -- విజయవాడ జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దసరా సెలవుల తర్వాత సిటీ నుంచి సొంత ఊళ్లకు వెళ్లిన ప్రజలు తిరిగి హైదరాబాద్ బాట పట్టారు.

విజయవాడ జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్



హైదరాబాద్ : హైదరాబాద్ -- విజయవాడ జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దసరా సెలవుల తర్వాత సిటీ నుంచి సొంత ఊళ్లకు వెళ్లిన ప్రజలు తిరిగి హైదరాబాద్ బాట పట్టారు. దీంతో చౌటుప్పల్‌లో ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనుల వల్ల వాహనాలు నెమ్మదిగా మూవ్ అవుతున్నాయి. అలాగే పంతంగి టోల్‌ప్లాజా వద్ద హైదరాబాద్ వైపు 10 టోల్ బూత్‌లు ఓపెన్ చేశారు. దసరా సందర్భంగా 10 రోజుల్లో జాతీయ రహదారిపై 7 లక్షల వాహనాల రాకపోకలు కొనసాగించాయని అధికారులు తెలిపారు.

కాగా, పండుగ నేపథ్యంలో ట్రాఫిక్‌ను నియంత్రించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందనివ వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపుట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతాలకు నిమిజ్జనానికి దుర్గామాత విగ్రహాలు భారీగా తరలిరావడంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఎల్బీనగర్ నగర్ నుంచి దిల్‌సుఖ్‌నగర్ వైపు ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ వాహనాలు భారీగా నిలిచోయాయి. దీంతో గంటలు గంటలు ట్రాఫిక్‌లో చిక్కుకోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించే ప్రయత్నం చేస్తున్నారు.

సౌదీ అరేబియాలో ఎయిర్‌పోర్టుపై హౌతీల దాడి..

భారతీయుడు సహా ఇద్దరు మృతి



సౌదీ అరేబియాలోని ఎయిర్‌పోర్టుపై హౌతీలు దాడి చేశారు. ఈ ఘటనలో ఇద్దరు మరణించారు. వారిలో ఒకరు భారతీయుడు. మరో ఎనిమిది మంది గాయపడ్డారు. సౌదీ అరేబియాలోని దమ్మామ్‌లో ఉన్న కింగ్ ఫహద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌పై హౌతీలు బుధవారం రాత్రి దాడి చేశారు. 20 రాకెట్లతో హౌతీ ఉగ్రవాదులు దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో ఇద్దరు మరణించారు. వారిలో ఒకరు భారతీయుడు.మరో ఎనిమిది మంది గాయపడగా.. వారిలో ఇద్దరు ఇండియన్స్ ఉన్నారు. ఈ విషయాన్ని గురువారం సౌదీ అధికారులు వెల్లడించారు. గాయపడిన వారిని స్థానిక ఆస్పత్రికి తరలించి, చికిత్స అందిస్తున్నారు. ఈ దాడిలో ఎయిర్‌పోర్ట్ కూడా భారీగా ధ్వంసమైంది. అయితే, దాడి తర్వాత ఎయిర్‌పోర్టు నుంచి విమానయాన కార్యకలాపాలు కొనసాగాయా.. లేదా అనే విషయంపై స్పష్టత లేదు. దమ్మామ్ ఎయిర్‌పోర్టు సౌదీ అరేబియాలోని ఈస్టర్న్ ప్రావిన్స్‌లో అత్యంత కీలకమైంది. అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు కావడంతో హౌతీలు దీన్ని లక్ష్యంగా ఎంచుకున్నారు.మరోవైపు భారతీయుడు మృతిచెందడంపై సౌదీ అరేబియాలోని ఇండియన్ ఎంబసీ ప్రకటన చేసింది. ఎయిర్‌పోర్టుపై హౌతీలు జరిపిన దాడిలో ఒక భారతీయుడు మరణించగా, మరో ఇద్దరు గాయపడ్డట్లు సౌదీ ప్రభుత్వం తమకు తెలిపిందని ఎంబసీ వెల్లడించింది. ఈ ఘటనలో మృతుల కుటుంబాలకు సానుభూతి ప్రకటించింది. బాధితుల కుటుంబాన్ని సంప్రదిస్తున్నామని వివరించింది. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించింది. యెమెన్ దేశంలోని తిరుగుబాటు సైన్యం హౌతీలు. వీరికి ఇరాన్ మద్దతు ఇస్తోంది. అలాగే, యెమెన్ ప్రభుత్వానికి సౌదీ అరేబియా మద్దతు ఇస్తోంది. ఈ నేపథ్యంలో హౌతీలు.. సౌదీ అరేబియాపై దాడులకు దిగుతున్నారు.

12 ఏళ్లుగా అధికారంలో ఉన్నా, శత్రువులను సృష్టించుకోవాల్సి వస్తున్నది'..

బీజేపీపై అన్నామలై విమర్శలు



చెన్నై: తమిళనాడులో ఐదేళ్లపాటు బీజేపీకి నాయకత్వం వహించి ఆ పార్టీని వీడిన కే అన్నామలై కేంద్ర ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడ్డారు. 12 ఏళ్లుగా అధికారంలో ఉన్నా, ఇప్పటికీ శత్రువులను సృష్టించుకోవాల్సి వస్తోందని విమర్శించారు. జూన్‌లో బీజేపీకి రాజీనామా చేసిన అన్నామలై, 'వీ ద లీడర్స్' అనే కొత్త సంస్థను ప్రారంభించారు. ఢిల్లీలో కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నిరసనల పట్ల కేంద్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరును ఆయన తప్పుపట్టారు. నిరసనకారులపై పోలీస్ బలగాలను ప్రయోగించడం, ముందస్తు నిర్బంధాలు, నిరసనల అణచివేతకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలను ఆయన విమర్శించారు.కాగా, నిరసన తెలిపే హక్కును, ప్రభుత్వానికి వ్యతిరేక గళాలను 'దేశ వ్యతిరేక' చర్యలుగా చిత్రీకరించే ధోరణిని అన్నామలై ప్రశ్నించారు. 'కేంద్ర ప్రభుత్వం ఢిల్లీలో 12 ఏళ్లకు పైగా అధికారంలో ఉందనే విషయాన్ని మరిచిపోయి, తమ ఉనికిని కాపాడుకోవడానికి నిరంతరం ఏదో ఒక శత్రువును సృష్టించుకుంటోందని నాకు అనిపిస్తోంది. ఇది చాలా బాధాకరం' అని ఎక్స్‌లో వరుస పోస్టులతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు.

జనరేటర్‌కు ఒక్క రోజుకే రూ.7 వేలు ఖర్చు పెట్టినం..



సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం బూరుగుపల్లిలో ఎండిపోయిన పంటలను మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు పరిశీలించారు. రైతులకు కరెంట్ ఎలా వస్తుంది.. సాగునీరు పారుదల ఎలా ఉందనే విషయాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఓ రైతు మాట్లాడుతూ.. మూడెకరాలు నాటేసినం సార్.. కరెంట్ సరిగా లేకపోవడంతో బోరు కాలిపోయింది. బోరు తీయించి కొత్త పంప్ పెట్టిన తర్వాత కరెంట్ 3- 4 గంటలు మాత్రమే వచ్చింది. ఒక్క రోజు జనరేటర్ తీసుకొస్తే రూ.4 వేలు కిరాయి..రూ.3 వేలు డీజిల్ ఖర్చు.. అలా 3 రోజులు పెట్టినం.. రోజుకు మొత్తం రూ.7 వేలు ఖర్చు పెట్టినం.. వరి ఎండిపోతుంది.. ఆశకు తినేందుకైనా మిగులుతయనుకున్నం.. చేసేదేమి లేక మళ్లీ తిరిగిచ్చేసినమన్నారు.సత్యనారాయణ అనే రైతు మాట్లాడుతూ.. నేను ఆరెకరాలు నాటేసిన. అంతకు ముందు లోవోల్టేజీతో మోటార్ కాలిపోయింది.. మాకేం తెలుసు.. ట్రాన్స్‌ఫార్మర్ ఫిట్టింగ్ చేస్తే మోటారు బాగుందనుకుంటే అది కూడా కాలిపోయింది.. ఏందన చూస్తే ట్రాన్స్‌ఫార్మర్ మీద 2 ఫేజ్‌లు ఫుల్ వస్తుంది.. ఒక ఫేజ్ డౌన్ చూపిస్తుంది.. ఆరెకరాల్లో మూడెకరాలు పోయింది. రెండుసార్లు మోటార్లు కాలిపోయింది. లైన్‌మెన్‌ను అడిగితే.. మేమేం చేయాలే.. మొదటి నుంచే అట్లా వస్తుందని వాపోయాడు.

2 లక్షల ఎకరాల్లో పంట ఎండిపోతుంది..

ఇప్పటికీ మన ప్రభుత్వం కరువు మండలాలు ప్రకటించలేదు : హరీశ్ రావు



ఝతీఅంఫ్ఘ ఝశీ । రోమ్ నగరం తగలబడిపోతుంటే ఫిడేల్ వాయించినట్టు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కరువు పరిస్థితుల్లో ప్రజలను ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైపోయాడని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు అన్నారు.

గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. ఇది కాలం తెచ్చిన కరువు కాదని మేం గతంలో కూడా చాలాసార్లు చెప్పామన్నారు.. ..10 నెలల క్రితమే ఎల్‌నినో వస్తుందని కరువు పరిస్థితులు ఏర్పడుతాయని, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు ప్రభుత్వాలను హెచ్చరించారు. కానీ మన రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్రపోయి ముందస్తు చర్యలు తీసుకోకపోవడం వల్ల రాష్ట్రవ్యాప్తంగా ఇవాళ దాదాపు 12 లక్షల ఎకరాల్లో పంట ఎండిపోతుంది.. పత్తి లాంటి పంట కనీసం దిగుబడి కాదు.. పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు.

పత్తి దిగుబడి బాగా తగ్గిపోయి ఎకరాకు 2-3 క్వింటాళ్లు కూడా రానట్వంటి పరిస్థితి ఉన్నది. పత్తి దిగుబడి బాగా తగ్గిపోయిందన్నారు హరీశ్ రావు.. 10-12 లక్షల ఎకరాల్లో పంటలు బాగా ఎండిపోతున్నాయి. ఇప్పటికే అనేక జిల్లాల్లో ప్రజలు తాగునీటికి, సాగునీటికి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. పక్క రాష్ట్రాలు ఇప్పటికే కరువు మండలాలు ప్రకటించాయి. ఈ దేశంలో కొన్ని రాష్ట్రాలు తక్షణ ఆర్థిక సాయాన్ని ప్రకటించి రైతాంగానికి అందిస్తున్నాయి. కొన్ని రాష్ట్రాలు తాగునీటి ప్రత్యామ్నాయ ఏర్పాట్ల కోసం జిల్లా కలెక్టర్లకు నిధులు విడుదల చేస్తున్నారు.. కానీ ఇంతవరకు మన తెలంగాణ ప్రభుత్వం కరువు మండలాలు ప్రకటించలేదు.. తక్షణ ఆర్థిక సాయం ప్రకటించలేదు.. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం లేదు.. విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందాల విషయంలో ఫెయిల్ అయిపోయారన్నారు. ఇయ్యాళ కొందామంటే కరెంట్ లేదని రేవంత్ రెడ్డి బీద అరుపులు మాట్లాడుతున్నారని హరీశ్ రావు మండిపడ్డారు.

కాంగ్రెస్ పార్టీ మరో 30 ఏళ్లు అధికారంలోకి రాదు..

రాహుల్ గాంధీపైనా అమిత్ షా విమర్శలు



రాబోయే 30 ఏళ్లలో కాంగ్రెస్ పార్టీ దేశంలో అధికారంలోకి వచ్చే అవకాశం లేదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. రాహుల్ గాంధీకి, కాంగ్రెస్ పార్టీకి అధికారం దక్కబోదన్నారు. న్యూఢిల్లీ లో గురువారం యమునా నది పునరుద్ధరణ ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల సందర్భంగా జరిగిన కార్యక్రమంలో అమిత్ సా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాజా రాజకీయాలపై కీలక వ్యాఖ్యలు చేశారు.రాబోయే 30 ఏళ్లలో కాంగ్రెస్ పార్టీకి, రాహుల్ గాంధీకి అధికారం దక్కబోదు. బూత్ స్థాయి కార్యకర్తల దగ్గరి నుంచి ప్రధాని మోదీ వరకు బీజేపీ నేతలు ప్రజలతో మమేకం అయి ఉంటారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తున్నారు. వోట్ చోరీ ఆరోపణలతో రాహుల్ గాంధీ, ఆయన అనుచరులు దేశంలోని చొరబాటుదారులు, అక్రమ వలసదారులకు మద్దతు ఇస్తున్నారు. వారి ఓటు హక్కును పరిరక్షించేందుకు ప్రయత్నిస్తున్నారనే విషయాన్ని దేశం మొత్తం అర్థం చేసుకుంది.కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలోని ప్రభుత్వం అధికారం చేపట్టేటప్పటికే.. అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ తన ఉనికి కోల్పోయింది. అనేక సందర్భాల్లో కోర్టులు రాహుల్‌కు అనుకూలంగా తీర్పు ఇస్తే అప్పుడు న్యాయం అంటారు.. అదే వ్యతిరేకంగా తీర్పు వస్తే కోర్టుల్నే ప్రశ్నిస్తారు. ఈ రకమైన ద్వంద ప్రమాణాలు పని చేయవు. ఢిల్లీ ప్రజల మనసు మార్చబోవు. ఢిల్లీలో 30 ఏళ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్, కేజ్రీవాల్ ప్రభుత్వాలు పూర్తి వ్యర్థాల్ని యమునా నదిలో వదిలేశారు.హరియాణా, యూపీ నుంచి కాలుష్య వర్థాలు, కలుషిత నీరు నదిలో కలిసింది. అందుకే హరియాణా, యూపీ ప్రభుత్వాలతో కలిసి ఢిల్లీలోని బీజేపీ ప్రభుత్వం సమన్వయంతో పని చేస్తోంది. 2029లోపు యమునా నదిని ప్రక్షాళన చేయాలని భావిస్తోంది. పంజాబ్‌లో ఆప్ పాలనలో డ్రగ్స్ వ్యాపారం బాగా వృద్ధి చెందింది అని అమిత్ షా ఆరోపించారు.

హనుమకొండ కలెక్టరేట్‌లో ఘనంగా పండుగ సాయన్న జయంతి

పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్





హనుమకొండ, అక్టోబర్ 22 : హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పండుగ సాయన్న ముదిరాజ్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్, రాష్ట్ర మేర కార్పొరేషన్ చైర్మన్ సంగు వెంకట్రాజం, ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్‌తో పాటు పలువురు అధికారులు, ముదిరాజ్ సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం పండుగ సాయన్న ముదిరాజ్ ధైర్యసాహసాలను, సమాజానికి ఆయన అందించిన సేవలను అధికారులు, సంఘం ప్రతినిధులు స్మరించుకున్నారు. ఆయన స్ఫూర్తిని గుర్తుచేసుకుంటూ జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ సంపూర్ణ, వివిధ సంఘాల ప్రతినిధులు దేవేందర్ ముదిరాజ్, పొన్నం రాజ్, పులి రజనీకాంత్, పొన్నం మొగిలి, బండి సారంగపాణితో పాటు ఇతర అధికారులు, ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదును ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి

అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించాలిలి
బీఆర్ఎస్ శ్రేణులకు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి పిలుపు



లిభూపాలపల్లి, అక్టోబర్ 22:త్వరలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఓటరు నమోదు ప్రక్రియను బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ఓటరు నమోదు ప్రక్రియపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా గండ్ర వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ.. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరు నమోదు అత్యంత కీలకమని పేర్కొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ పరిధిలోని అర్హులైన ప్రతి పట్టభద్రుడిని వ్యక్తిగతంగా కలిసి ఓటరు నమోదుపై అవగాహన కల్పించాలని సూచించారు.

అర్హత కలిగిన ఏ ఒక్క పట్టభద్రుడు కూడా ఓటరు నమోదుకు దూరం కాకుండా ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు.న్నికల సమయంలో ప్రతి ఒక్కరూ తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకునేలా కృషి చేయాలని కోరారు. ఓటరు నమోదు కార్యక్రమాన్ని బాధ్యతాయుతంగా నిర్వహించి విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి బీఆర్ఎస్ నాయకుడు, కార్యకర్తపై ఉందని గండ్ర వెంకట రమణారెడ్డి స్పష్టం చేశారు.

డిసెంబరులో జాతీయ స్థాయి క్రీడా సంబరం

- **ఖేలో ఇండియా అథ్లెటిక్స్ పోటీలకు వేదికగా హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియం**
- **ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి**
- **క్రీడాకారులకు మెరుగైన వసతులు కల్పించాలని అధికారులకు ఆదేశం**



హనుమకొండ, అక్టోబర్ 22
హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం (జేఎన్ఎస్) మరో ప్రతిష్ఠాత్మక జాతీయ స్థాయి క్రీడా పోటీలకు వేదిక కానుంది. డిసెంబరులో నిర్వహించనున్న ఖేలో ఇండియా అథ్లెటిక్స్ పోటీల్లో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో పోటీల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించింది. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి జేఎన్ఎస్ స్టేడియాన్ని సందర్శించి ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్టేడియ ంలోని క్రీడా ప్రాంగణం, మౌలిక సదుపాయాలు, ఇతర ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.

క్రీడాకారులకు అసౌకర్యం కలగొద్దు

జాతీయ స్థాయి పోటీలకు వివిధ రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో క్రీడాకారులు, కోచ్‌లు, సహాయక సిబ్బంది హాజరయ్యే అవకాశం ఉన్నందున వారికి అవసరమైన వసతులను ముందుగానే సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. వసతి, తాగునీరు, పారిశుధ్యం, మరుగుదొడ్లు తదితర మౌలిక సదుపాయాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా యువజన క్రీడల అధికారి కొత్త ప్రశాంత్‌ను ఆదేశించారు. పోటీల సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు.

నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలి

స్టేడియంలో కొత్తగా నిర్మిస్తున్న మరుగుదొడ్లతోపాటు ఇతర మౌలిక సదుపాయాల పనులను వేగవంతం చేయాలని ఆర్‌అండ్‌బీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నిర్దిష్ట గడువులోగా పనులు పూర్తి చేయడంతోపాటు నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని సూచించారు. జాతీయ స్థాయి క్రీడా పోటీలకు హనుమకొండ ఆతిథ్యమిస్తున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు ప్రణాళికాబద్ధంగా పూర్తి చేసి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అధికారులకు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి సూచించారు.

లైఫ్‌గార్డ్ కోర్సుపై అనుమానాలెన్నో!

ధ్రువపత్రాల చెల్లుబాటుపై స్పష్టత ఏదీ?
అనుమతులు ఉన్నాయా? గుర్తింపు ఉందా?
ఉద్యోగాలకు అర్హత కల్పిస్తాయా?
స్విమ్మింగ్ అసోసియేషన్ నిర్వహణపైనా ఆరోపణలు
సమగ్ర విచారణ జరపాలని అభ్యర్థుల డిమాండ్

హైదరాబాద్, అక్టోబర్ 22
తెలంగాణ స్విమ్మింగ్ అసోసియేషన్ కార్యదర్శి ఉమేష్ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు పేర్కొంటున్న లైఫ్‌గార్డ్, వాటర్ సేఫ్టీ శిక్షణ కోర్సుకు సంబంధించిన అనుమతులు, గుర్తింపు, ధ్రువప త్రాల చెల్లుబాటుపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. శిక్షణ పొందిన అభ్యర్థులకు జారీ చేసిన సర్టిఫికెట్లు ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలకు అర్హత కల్పిస్తాయా? అనే అంశంపై స్పష్టత ఇవ్వాలని అభ్యర్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.ఈ ఏడాది మే 1 నుంచి 3వ తేదీ వరకు హైదరాబాద్‌లోని జీఎంసీ బాలయోగి ఆక్వాటిక్ స్టేడియం ప్రాంగణంలో లైఫ్‌గార్డ్, వాటర్ సేఫ్టీ శిక్షణ నిర్వహించినట్లు సమాచారం. అయితే ఈ కోర్సు నిర్వహణకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ నుంచి అనుమతులు పొందారా? సంబంధిత నిర్వహణ కమిటీ ఆమోదం ఉందా? స్విమ్మింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా గుర్తింపు ఉందా? అనే ప్రశ్నలకు అధికారిక సమాధానాలు రావాల్సి ఉంది.

ధ్రువపత్రాలకు గుర్తింపు ఎంత?

ప్రజల ప్రాణరక్షణతో ముడిపడిన లైఫ్‌గార్డ్ శిక్షణకు నిర్దిష్ట ప్రమాణాలు అవసరమని, కోర్సు నిర్వహణకు సంబంధిత సంస్థల గుర్తింపు, అనుమతులపై స్పష్టత ఉండాలని అభ్యర్థులు కోరుతున్నారు. శిక్షణ కోసం సమయం, డబ్బు వెచ్చించిన తమకు సర్టిఫికెట్ల చెల్లుబాటుపై సందేహాలు తలెత్తడం ఆందోళన కలిగిస్తోందని పేర్కొంటున్నారు. కోర్సు నిర్వహణకు సంబంధించిన అనుమతి పత్రాలు, శిక్షణ ప్రమాణాలు, ధ్రువపత్రాల గుర్తింపు వివరాలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

అసోసియేషన్ నిర్వహణపైనా ఆరోపణలు

మరోవైపు తెలంగాణ స్విమ్మింగ్ అసోసియేషన్ కార్యవర్గ నిర్వహణపైనా పలు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. కార్యదర్శి ఉమేష్ కొందరు సభ్యులతోనే నిర్ణయాలు తీసుకుంటున్నారని, జిల్లా స్థాయిలో అర్హులను పక్కనపెట్టి సంబంధం లేని వ్యక్తులకు అనుబంధ గుర్తింపులు కల్పిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందుకోసం ముడుపులు తీసుకుంటున్నారనే ఆరోపణలపైనా స్వతంత్ర విచారణ జరపాలని కోరుతున్నారు. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి అధికారిక నిర్ధారణ జరగాల్సి ఉంది.

ఫెడరేషన్ జోక్యం చేసుకోవాలి

లైఫ్‌గార్డ్, వాటర్ సేఫ్టీ కోర్సు నిర్వహణకు అవసరమైన గుర్తింపు, అనుమతులు, సర్టిఫికెట్ల చెల్లుబాటుపై స్విమ్మింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, సంబంధిత ప్రభుత్వ శాఖలు విచారణ జరపాలని అభ్యర్థులు కోరుతున్నారు. నిబంధనల ఉల్లంఘనలు జరిగినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, అభ్యర్థులకు నష్టం జరిగినట్లు నిర్ధారణ అయితే న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

అందోల్ 'అలాయ్ బలాయ్' పై పోలీసుల పూటకో నాటకం


మంత్రి దామోదర డైరెక్షన్ లో వింత కొర్రీలు

- **ఉదయం ఇరిగేషన్ చీజ పేరుతో పనుల అడ్డగింత.. సాయంత్రానికి హరీష్ రావు భద్రత పేరుతో మరో సాకు!**
- **ఎన్ని కుట్రలు చేసినా అలాయ్ బలాయ్ జరిగి తీరుతుంది: మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఫైర్**

సంగారెడ్డి అక్టోబర్ 22:-అందోల్ నియోజకవర్గంలో రైతాంగానికి భరోసాగా తలపెట్టిన 'దసరా అలాయ్ బలాయ్' కార్యక్రమాన్ని అడ్డుకోవడానికి పోలీసులు అనుసరిస్తున్న తీరు అత్యంత హాస్యాస్పదంగా, అనుమానాస్పదంగా మారిందని అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి దామోదర రాజనర్సింహ ఒత్తిళ్లకు తలొగ్గి పోలీసులు పూటకో మాట మాట్లాడుతూ కుంటిసాకులతో ప్రజాస్వామ్యబద్ధమైన కార్యక్రమాన్ని అణచివేయాలని చూస్తున్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.బుధవారం నాడు సభా ప్రాంగణంలో ఏర్పాట్లు జరుగుతుండగా ఉదయం పోలీసులు హఠాత్తుగా వచ్చి "ఇరిగేషన్ శాఖ నుంచి చీజ కావాలి" అంటూ పనులను దౌర్జన్యంగా నిలిపివేయించారు. పట్టా భూముల్లో రైతులు స్వచ్ఛందంగా ఏర్పాటు చేసుకుంటున్న వేదికకు అసలు ఇరిగేషన్ శాఖతో సంబంధం ఏమిటని ప్రశ్నిస్తే అధికారుల వద్ద సమాధానం లేదన్నారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ స్వయంగా వెళ్లి డీఎస్పీ గారిని కలిసి అనుమతుల విషయమై వినతిపత్రం సమర్పించారు. అయితే ఉదయం ఇరిగేషన్ చీజ అన్న డీఎస్పీ గారు.. సాయంత్రానికి మాట మార్చి సరికొత్త నాటకానికి తెరలేపారని ఆరోపించారు.

"ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వస్తున్న మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు గారి భద్రతే మాకు ప్రధాన ఆందోళనగా ఉంది.. ఆ ప్రాంతం సెక్యూరిటీ పరంగా అనువైనది కాదు.. అందుకే అనుమతి ఇచ్చే విషయం ఆలోచిస్తున్నాం" అంటూ కుంటిసాకులు చెప్పడం సిగ్గుచేటని క్రాంతి కిరణ్ మండిపడ్డారు.రాష్ట్రంలో సీనియర్ ప్రజాప్రతినిధి, మాజీ మంత్రిగా విశేష ప్రజాదరణ ఉన్న హరీష్ రావు గారికి భద్రత కల్పించాల్సిన బాధ్యత పోలీసు యంత్రాంగానిది కాదా? రక్షణ కల్పించాల్సింది పోయి, ఆయన భద్రతనే సాకుగా చూపి సభను అడ్డుకోవాలని చూడటం వెనుక మంత్రి దామోదర రాజనర్సింహ ప్రత్యక్ష ప్రమేయం స్పష్టంగా కనిపిస్తోందని క్రాంతి కిరణ్ ఆరోపించారు.ఉదయం ఒక సాకు.. సాయంత్రానికి మరో సాకు.. అసలు అందోల్ నియోజకవర్గంలో రాజ్యాంగం నడుస్తోందా? లేక దామోదర ఆదేశాలతో పోలీసు రాజ్యం నడుస్తోందా? అని ప్రశ్నించారు. రైతుల బాధలు ప్రభుత్వం దృష్టికి వెళ్తాయని, ప్రజలు





తిరగబడతారని అధికార పార్టీకి వెన్నులో వణుకు మొదలైందని, అందుకే హరీష్ రావు గారి భద్రత పేరుతో సరికొత్త డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు.ఎన్ని అడ్డంకులు సృష్టించినా, ఎన్ని



పోలీసు నిర్బంధాలు ప్రయోగించినా రైతాంగం అండతో అందోల్ గడ్డపై అలాయ్ బలాయ్ సభను విజయవంతం చేసి తీరుతామని క్రాంతి కిరణ్ స్పష్టం చేశారు.డీఎస్పీని కలిసిన వారిలో జైపాల్ రెడ్డి, నారాయణ, సాయికుమార్, వీరారెడ్డి, శశికుమార్ తో పాటు సోషల్ మీడియా వారియర్స్ ఉన్నారు.

ఘనంగా ఆర్ బి ఆర్ టవర్స్ లో బతుకమ్మ, దసరా ముగింపు ఉత్సవాలు..

బహుమతులు అందజేసిన అధ్యక్షుడు ఓం ప్రకాష్ గౌడ్..





మియాపూర్
ఆర్.బి.ఆర్ టవర్స్ లో మియాపూర్‌లో బతుకమ్మ మరియు దసరా నవరాత్రి 2026 ఉత్సవాలను అత్యంత వైభవంగా, కన్నుల పండుగగా ఉత్సాహభరితంగా జరుపుకున్నారు. ఆర్ బి ఆర్ టవర్స్ అధ్యక్షులు ఆర్. ఓంప్రకాష్ గౌడ్ మార్గదర్శకత్వం , సహకారంతో 11 రోజుల పాటు జరిగిన ఈ ఉత్సవంలో కమిటీ సభ్యులు, ఆర్.బి.ఆర్ కుటుంబ సభ్యులు, వాలంటీర్లు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా రాచమల్ల కృష్ణ పటేల్, రాచమల్ల నాగేష్ పటేల్, ప్రశాంత్ గౌడ్, భాస్కర్ గౌడ్, సతీష్ గౌడ్ లు ఈ కార్యక్రమంకి హాజరు కావడం జరిగింది. వెంకట్ బ్లాక్‌కు చెందిన ఎన్. ఆశిష్ గౌడ్ సౌజన్యంతో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు మరియు దండియా ఆటలలో పాల్గొన్నవారికి అధ్యక్షుల చేతులమీదుగా బహుమతులుఅందచేశారు. శృతి బ్లాక్‌కు చెందిన టి. సాయి విష్ణు మరియు వారి కుటుంబ సభ్యులు రూ.80,000/- లకు 100 గ్రాముల వెండి నాణెం వేలంలో గెలుచుకున్నారు. ఎస్ ఎం ఆర్ నుండి 30 గ్రామ్ ల సిల్వర్ కాయిన్ లక్కీ డిప్ విజేత మాస్టర్ హర్ష కైవసం చేసుకున్నారు. కన్నుల పండుగ లా నిర్వహించిన బతుకమ్మ, దసరా ఉత్సవాలలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ, సమర్థవంతంగా ఈ బతుకమ్మ, దసరా పండుగ ల ఉత్సవాలను నిర్వహించినకమిటీ సభ్యులు అమర్, శ్రీకాంత్, అంజి రెడ్డి, సురేష్ కుమార్, కృష్ణ మోహన్, గోవింద్ నాయక్, రమణ, ఆర్ కె రెడ్డి, గండి సురేష్, లక్ష్మణ్, సత్యనారాయణ, వేమారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఆశిష్ గౌడ్ స్వాతికి నిర్వాహకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ప్రేమ్ నగర్ బి బ్లాక్ హనుమాన్ ఆలయంవద్ద రామకృష్ణ ఆధ్వర్యంలో భవానీ నవరాత్రుల ముగింపు వేడుకలు..

శేరిలింగంపల్లి



భవాని రామకృష్ణ ఆధ్వర్యంలో కొండాపూర్ డివిజన్ పరిధిలోనీ ప్రేమ్ నగర్ బి బ్లాక్ హనుమాన్ ఆలయం వద్ద భవానిదేవి నవరాత్రులను ఘనంగా నిర్వహించారు. నవరాత్రుల ఉత్సవాలలో అమ్మ వారి సమక్షంలో లక్కీ డ్రా తీశారు. విజేతలకు జగదీశ్వర్ గౌడ్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. బైక్ లక్కీడ్రా లో గెలుపొందిన విజేత మణికంఠ , మహేష్ , శ్రీరామ్ లకి అందజేశారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ,పిసిసి జెనరల్ సెక్రటరీ జగదీశ్వర్ గౌడ్ మియాపూర్ సిఐ జయరామ్,ఎస్ఐ రాజేందర్ రెడ్డి, నిర్వాహకులు రామకృష్ణ, ఆర్ ఎం పి, పి ఎం పి సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ రమేష్ గౌడ్ , రూపారెడ్డి, వెంకటేష్ , సత్తిబాబు, అబిద్, రాజు తదితరులతో పాటుగా 50 మంది భవాని మాలధారులు ,200 మంది కాలనీ వాసులు పాల్గొని వేడుకలను ఘనంగా నిర్వహించారు.

రాయదుర్గంలో పండగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలు..



శేరిలింగంపల్లితెలంగాణ రాబిన్‌హుడ్‌గా ప్రజల మనస్సుల్లో చిరస్థాయిగా నిలిచిన పండగల సాయన్న ముదిరాజ్ 174వ జయంతి వేడుకలను హైదరాబాద్‌లోని శేరిలింగంపల్లి పరిధి రాయదుర్గంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ముదిరాజ్ జెండా ఆవిష్కరణ మరియు రాయదుర్గం గ్రామంలో పండుగ సాయన్న నినాదాలతో పాదయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ ముదిరాజ్ నాయకులు మాట్లాడుతూ పండగల సాయన్న ధైర్యసాహసాలు, పేదలు, బడుగు బలహీన వర్గాల కోసం చేసిన సేవలను గుర్తుచేశారు. అన్యాయాన్ని ఎదిరిస్తూ సామాన్యులకు అండగా నిలిచిన ఆయన జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. సామాజిక న్యాయం కోసం ఆయన సాగించిన పోరాటాలు తెలంగాణ సమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందాయని పేర్కొన్నారు.
సాయన్న జయంతిని అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం హర్షణీయమన్నారు. ఈ గుర్తింపు ముదిరాజ్ సమాజంతోపాటు బడుగు, బలహీన వర్గాల ఆత్మగౌరవాన్ని మరింత పెంచుతుందని అభిప్రాయపడ్డారు. ఆయన ఆశయాలను భావితరాలకు చేరవేయాలని, బీసీ వర్గాల ఐక్యత, సామాజిక చైతన్యం, సమానత్వ


పెద్దకడబూరులో పొలిటికల్ హీట్.. నామినేషన్లలో టీడీపీ, వైసీపీ జోరు!

ఎన్నికల వేడి.. రెండో రోజే 44 నామినేషన్లు!

పెద్దకడబూరు పెద్దకడబూరు మండలంలో ఎంపీటీసీ ఎన్నికల సందడి ఊపందు కుంది. నామినేషన్ల ప్రక్రియ రెండో రోజే రాజకీయ పార్టీల మధ్య పోటీ ఆసక్తికరంగా మారింది. గురు వారం ఒక్కరోజే మొత్తం 44 నామినేషన్లు దాఖలు కావడంతో మండలంలో ఎన్నికల వాతావరణం వేడెక్కింది. ఇందులో టీడీపీ నుంచి 13, వైసీపీ నుంచి 30, సీపీఎం నుంచి ఒక నామినేషన్ నమోదైంది. ప్రధాన పార్టీల అభ్యర్థులు తమ బలాన్ని చాటుకునే ప్రయత్నంలో నామినేషన్లు సమర్పించారు.

టీడీపీ అభ్యర్థుల నామినేషన్లు
టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, సీనియర్ నాయకుడు గవిగట్టు ఈరన్న ఆధ్వర్యంలో ఆ పార్టీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. పెద్దకడబూరు-1 నుంచి కోడిగుడ్ల దుబ్బన్న, పెద్దకడబూరు-2 నుంచి మొట్రు రామాంజనేయులు, జాలవాడి నుంచి కె. శివలింగమ్మ, కంబళదిన్నె నుంచి బోయ నాగేంద్ర, కంబదహాల్ నుంచి నరసప్ప, హెచ్. మురవణి-1 నుంచి బోయ భీమేష్, హెచ్. మురవణి-2 నుంచి బోయ నరసయ్య, హనుమాపురం నుంచి బోయ లలిత, మేకడోణ నుంచి వహిదా నామినేషన్లు సమర్పించారు.

వైసీపీ నుంచి భారీగా నామినేషన్లు



వైసీపీ మండల కన్వీనర్ రామమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. పెద్దకడబూరు-1 నుంచి నరవ విరుపాక్షిరెడ్డి, పెద్దకడబూరు-2 నుంచి బోయ శాంతమూర్తి, ఉసేన్ సాబ్, జాలవాడి నుంచి గౌళ్ల దేవమ్మ, కంబళదిన్నె నుంచి గౌరవ మల్లయ్య, కంబదహాల్ నుంచి కె. బాబు, హెచ్. మురవణి-1 నుంచి బోయ గోవిందు, హెచ్. మురవణి-2 నుంచి ఈరేషమ్మ, హనుమాపురం నుంచి పూజారి లక్ష్మి నామినేషన్లు వేశారు.
అలాగే తారాపురం నుంచి బి. ఈశ్వరమ్మ, బురుజు మునెమ్మ, మేకడోణ నుంచి బోయ మాదేవి, బసలదొడ్డి నుంచి మహదేమ్మ, కల్లుకుంట నుంచి బోయ చిలకలడోణ నాగమ్మ, చిన్నతుంబళం-1 నుంచి ఇస్సాక్, చిన్నతుంబళం-2 నుంచి మాల లక్ష్మి, దొడ్డిమేకల నుంచి బోయ నరసమ్మ, గవిగట్టు నుంచి లక్ష్మీరెడ్డి నామినేషన్ పత్రాలు సమర్పించారు.

సీపీఎం నుంచి రాధమ్మ బరిలోకి

కల్లుకుంట ఎంపీటీసీ స్థానానికి సీపీఎం అభ్యర్థిగా ఈడిగ రాధమ్మ నామినేషన్ దాఖలు చేశారు. సీపీఎం మండల కార్యదర్శి తిక్కన్న ఆధ్వర్యంలో ఆమె నామినేషన్ సమర్పించారు.




మూడంచెల భద్రత.. ప్రశాంతంగా నామినేషన్లు

నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎస్ఐ మారుతి ఆధ్వర్యంలో పోలీసులు మూడంచెల భద్రత ఏర్పాటు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి మాధవీలతకు అభ్యర్థులు నామినేషన్ పత్రాలు అందజేశారు. అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి ప్రభావతి దేవి ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోడిగుడ్ల ఏసేపు, సొసైటీ చైర్మన్లు మీ సేవ ఆంజనేయులు, కందనాతి నరసప్ప, టీడీపీ మండల అధ్యక్షుడు గవిగట్టు మల్లికార్జున, ఉపాధ్యక్షుడు విజయ్ కుమార్, మండల కార్యదర్శి పూజారి ఈరన్న, ఇతర టీడీపీ నాయకులు, వైసీపీ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు రవిచంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ రఘురామ్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. రెండో రోజే 44 నామినేషన్లు దాఖలు కావడంతో పెద్దకడ బూరు మండలంలో ఎన్నికల పోరు మరింత ఆసక్తికరంగా మారింది. నామినేషన్ల ప్రక్రియ ముగిసే నాటికి పోటీ చేసే అభ్యర్థుల సంఖ్యపై మరింత స్పష్టత రానుంది.

పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి దసరా శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి:
నిజామాబాద్‌లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి కామారెడ్డి నియోజకవర్గం నేతలు మర్యాదపూర్వకంగా కలిసి విజయదశమి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా దసరా పండుగ ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి సౌభాగ్యాలు నింపాలని, తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావాలని,



ప్రజలకు సేవ చేస్తూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావ్ ను కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, నిజామాబాద్ డిసిసి అధ్యక్షులు నగేష్ రెడ్డి, టిపిసిసి జనరల్ సెక్రెటరీ రాంభూపాల్, టిపిసిసి జనరల్ సెక్రెటరీ రాజేశ్వర్(నిర్మల్), కరీంనగర్ డిసిసి అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, ఉన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ, కామారెడ్డి జిల్లా సేవాదళ్ అధ్యక్షులు గడ్డమీది మహేష్, డిసిసి ఉపాధ్యక్షులు సబ్బాని హరికృష్ణ, సేవాదళ్ నియోజకవర్గం అధ్యక్షులు మెహర్ బాబా గౌడ్, మాజీ కౌన్సిలర్ పంపరి శ్రీనివాస్, జమీల్, సలీం, పిడుగు సాయిబాబా, చింతల రవీందర్ గౌడ్, సేవాదళ్ యూత్ అధ్యక్షులు నర్సిల్ల మహేష్ ఉన్నారు.

గుబ్బడి పత్తేపూర్ లో ఇందిరమ్మ ఇంటికి గృహప్రవేశం చేసిన

చేవెళ్ల శాసనసభ్యులు. కాలే యాదయ్య

గ్రామంలోని నిరుపేద లకు సొంతింటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

గ్రామ సర్పంచ్ మేకల సామేల్ (సాయిలు)







వికారాబాద్ జిల్లానవాబుపేట్ మండలం, నవాబుపేట్ మండల పరిధిలోని గుబ్బడి పత్తేపూర్ గ్రామంలో మేకల అనూష భర్త సుధాకర్.నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లుకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొని గృహప్రవేశం చేసి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు నూతన గృహంలోకి అడుగుపెట్టిన లబ్ధిదారు కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేశారు వారి సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.
ఈ సందర్భంగా గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అర్హులైన నిరు కుటుంబాలకు సొంత ఇంటి కల సహకారం కావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు సొంత ఇల్లు లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల పథకంతో ఉపయోగకరంగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.
ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించడమే లక్ష్యం గ్రామ సర్పంచ్ మేకల సామేలు (సాయిలు)ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మేకల సామేలు మాట్లాడుతూ.గుబ్బడి పత్యాపూర్ గ్రామంలో ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు పేద ప్రజలకు సొంతింటి కలను సహకారం చేయాలని సంకల్పంతో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు

ఏపీ సీఎస్ సాయిప్రసాద్ పదవీకాలం పొడిగించిన ప్రభుత్వం



అమరావతి, అక్టోబరు 22 ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ పదవీకాలాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పొడిగించింది. ఈ ఏడాది నవంబర్ 30వ తేదీన ఆయన పదవి విరమణ చేయాల్సి ఉన్న విషయం తెలిసిందే. ఈ మేరకు సాయిప్రసాద్ పదవీ కాలాన్ని మరో ఆరు నెలలు పొడిగించాలని డీఓపీటీకి రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది. ఏపీ ప్రభుత్వ విజ్ఞప్తిపై సాయిప్రసాద్ పదవీకాలాన్ని ఆరు నెలల పాటు డీఓపీటీ పొడిగించింది. దీంతో వచ్చే ఏడాది మే 30వ తేదీ వరకు చీఫ్ సెక్రటరీగా సాయిప్రసాద్ కొనసాగనున్నారు.

హైదరాబాద్ వాటర్ బోర్డు ఉద్యోగుల సమ్మెపై నిషేధాన్ని పొడిగించిన ప్రభుత్వం

హైదరాబాద్, అక్టోబర్ 22: ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ వాటర్ వర్క్?లో ఉద్యోగుల సమ్మెపై విధించిన నిషేధాన్ని మరోసారి పొడిగించింది. మరో ఆరు నెలల పాటు సమ్మెపై నిషేధాన్ని విధించింది. గురువారం ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. జీవో నంబర్ 955ను ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ జారీ చేశారు.ఈ ఆదేశాలను అమలు చేయాలని హైదరాబాద్ వాటర్ బోర్డు ఎండీకి స్పష్టం చేశారు. అక్టోబర్ 21వ తేదీ నుంచి ఈ సమ్మెపై నిషేధం అమల్లోకి వచ్చిందని ఆ జీవోలో స్పష్టం చేశారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుందని వివరించారు. నీటి సరఫరా, పంపిణీ సేవల్లో సమ్మెలకు అనుమతి లేదని జారీ చేసిన జీవోలో వివరించారు.

మాజీ మంత్రి యనమలకు స్వల్ప అస్వస్థత



కాకినాడ: మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత యనమల రామకృష్ణుడు స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. కాకినాడలోని ట్రస్ట్ ఆస్పత్రిలో వైద్య చికిత్స అందిస్తున్నారు. ఇటీవల ఆయనకు గుండె శస్త్రచికిత్స చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో యనమలకు అమర్చిన స్టంట్లో స్వల్ప ఇబ్బందులు రావడంతో అస్వస్థతకు గురైనట్లు సమాచారం. ఆ తర్వాత తిరిగి వైద్యం అందించడంతో యనమల ఆరోగ్యం కుదుటపడింది. ఐసీయూ నుంచి సాధారణ వార్డుకు ఆయనను తరలించారు. యనమలకు ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో చికిత్స కొనసాగుతోంది.

యనమల ఆరోగ్య పరిస్థితిపై సీఎం చంద్రబాబు ఆరా..

కాగా, యనమల ఆరోగ్య పరిస్థితిపై సీఎం చంద్రబాబు ఆరా తీశారు. ఆయన కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకున్నారు. యనమల ఆరోగ్య పరిస్థితి గురించి తనకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని సీఎం.. తెలుగుదేశం పార్టీ నేతలను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో ఎంపీ సానా సతీశ్ ట్రస్ట్ ఆస్పత్రికి చేరుకుని వైద్యులతో మాట్లాడారు. యనమల ఆరోగ్య పరిస్థితి గురించి సీఎంకు సమాచారం అందజేశారు.

భారత్ ఆందోళనను అర్థం చేసుకున్నాము

యూఎస్ మంత్రి రూబియో

ఇంటర్నెట్ డెస్క్: ఉగ్రవాదం విషయంలో తాము భారత్ ఆందోళనను అర్థం చేసుకున్నామని అమెరికా విదేశాంగ శాఖ మంత్రి మార్కో రూబియో తెలిపారు. ప్రస్తుతం భారత్‌లో పర్యటిస్తున్న ఆయన జాతీయ మీడియాకు తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదంపై భారత్ వ్యక్తం చేస్తున్న ఆందోళన తమకూ ఉందని అన్నారు. భారత్‌ను కాదనుకుని పాక్‌కు దగ్గరయ్యే ప్రశ్నే లేదని చెప్పారు.

పాక్ సహా అన్ని దేశాలతో సంబంధాలు నెరపాల్సిన అవసరం అమెరికాకు ఉందని మంత్రి రూబియో పేర్కొన్నారు. దౌత్యబంధాల్ని కొనసాగించడం ద్వారా పాక్ నిర్ణయాలను కొంత ప్రభావితం చేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. దాయాది దేశాల దౌత్యంతో ఘర్షణలు తీవ్రరూపం దాల్చకుండా అడ్డుకునే అవకాశం ఉందని చెప్పారు. భారత్-అమెరికా మధ్య దీర్ఘకాలిక బంధం ఉందని అన్నారు. పాక్‌తో దౌత్యబంధం ఇటీవల కాలంలో కొంత మెరుగైందని చెప్పారు. భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు తగ్గించేందుకు అమెరికా సిద్ధంగానే ఉందని అన్నారు.ఇరు దేశాల మధ్య యుద్ధం జరగడం అమెరికాకు ఇష్టం లేదని మంత్రి రూబియో చెప్పారు. రెండు దేశాలు అభివృద్ధి, వాణిజ్యంపై దృష్టి పెట్టాలని కోరారు. అమెరికా కూడా ఉగ్రవాదం బారిన పడిందని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా టెర్రరిస్టుల ఆటకట్టించేందుకు పలు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

ఏపీలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ నామినేషన్ కేంద్రాల దగ్గర హై టెన్షన్


చిత్తూరు జిల్లా, అక్టోబరు 22 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ నామినేషన్ కేంద్రాల దగ్గర హై టెన్షన్ వాతావరణం నెలకొంది. అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లి నియోజకవర్గంలోని నామినేషన్ కేంద్రాల వద్ద ఉద్రిక్తత పరిస్థితులు చోటుచేసుకున్నాయి. ఈ నియోజకవర్గ పరిధిలోని పెద్ద తిప్ప సముద్రం, తంబళ్లపల్లి మండల నామినేషన్ కేంద్రాల్లో హై టెన్షన్ వాతావరణం నెలకొంది. ఎంపీటీసీ నామినేషన్లు రెండోరోజు కూటమి, వైసీపీ శ్రేణులు భారీగా తరలిరావడంతో పరస్పరం రెండు వర్గాల మధ్య ఘర్షణలు, తోపులాటలు చోటుచేసుకున్నాయి. ఇరువర్గాలను పోలీసులు నియంత్రించి కేంద్రాల నుంచి దూరంగా పంపించివేశారు.

మార్కాపురం జిల్లాలో..

మార్కాపురం జిల్లాలోని కనిగిరిలో ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది.ఎంపీటీసీ నామినేషన్లను వేసేందుకు వైసీపీ నాయకులు భారీగా ర్యాలీగా వచ్చారు. ఈ ర్యాలీని పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులతో వైసీపీ నాయకులు వాగ్వాదానికి దిగారు. పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లను వైసీపీ నాయకులు తొలగించారు. దీంతో హై టెన్షన్ వాతావరణం నెలకొంది.

ముమ్మరంగా నామినేషన్లు..

మరోవైపు.. జెడ్పీటీసీ, ఎంపీటీసీల ఎన్నికలకు ముమ్మరంగా నామినేషన్లు దాఖలవుతున్నాయి. ఏపీ వ్యాప్తంగా రెండో రోజున పెద్దఎత్తున నామినేషన్లను కూటమి, వైసీపీ సహా వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు దాఖలు చేస్తున్నారు. వివిధ ప్రాంతాల్లో జోరుగా స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేస్తున్నారు. జెడ్పీటీసీ స్థానాలకు కూటమి అభ్యర్థుల కంటే ఎక్కువగా వైసీపీ నేతలు నామినేషన్లు దాఖలు చేస్తున్నారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ సీట్ల సర్దుబాటుపై కూటమి, వైసీపీ నేతలు కసరత్తు పూర్తి చేశారు. క్లారిటీ వచ్చిన చోట్ల నామినేషన్లను కూటమి, వైసీపీ అభ్యర్థులు దాఖలు చేస్తున్నారు. 9829 ఎంపీటీసీ



స్థానాలకు గానూ తొలి రోజున 5267 నామినేషన్లను వివిధ పార్టీల అభ్యర్థులు దాఖలు చేశారు.

659 జెడ్పీటీసీ స్థానాలకు గానూ... తొలి రోజున 409 నామినేషన్లు దాఖలయ్యాయి. వివిధ ఎంపీటీసీ స్థానాలకు టీడీపీ 2719, జనసేన 294 నామినేషన్లు, బీజేపీ 74, వైసీపీ 1918 నామినేషన్లు దాఖలయ్యాయి. వివిధ జెడ్పీటీసీ స్థానాలకు టీడీపీ 128, జనసేన 21, బీజేపీ 24, వైసీపీ 192 నామినేషన్లు దాఖలు చేశారు

రెండో రోజున వివిధ రాజకీయ పార్టీలు, స్వతంత్రులు నామినేషన్లు దాఖలు చేస్తున్నారు. నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా సాగుతోంది.

సముద్రం పేరు మారుస్తానంటే.. పిచాయ్ నో చెప్పారు: ట్రంప్



అట్లాంటిక్ మహాసముద్రం పేరు మార్పునకు గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ అస్సలు అంగీకరించలేదని యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా తెలిపారు. 'నేను పేరు మారుద్దామని అన్నాను.. ఆయనేమో వద్ద వద్దు.. ఈసారి నా వల్ల కాదని అన్నారు' అని ఇటీవల టెన్నిస్సీ రాష్ట్రంలో జరిగిన ఓ కార్యక్రమంలో ట్రంప్ తెలిపారు. 'సర్.. సముద్రాల వ్యవహారం వేరు. అవి చాలా దేశాలతో ముడిపడి ఉంటాయి. దయచేసి అలా చేయాలని మాత్రం అనొద్దు' అని పిచాచ్ చెప్పినట్టు వివరించారు. పదవిలోంచి దిగిపోయే లోపు అట్లాంటిక్ మహాసముద్రం పేరును అమెరికా సముద్రంగా మార్చాలని యూఎస్ అధ్యక్షుడు ఉవ్విళ్లూరుతున్న విషయం తెలిసిందే.ఏదైనా సముద్రానికి అమెరికా పేరు ఉంటే బాగుంటుందని ఎవరో తనకు సూచించినట్టు ట్రంప్ చెప్పుకొచ్చారు. 'గల్ఫ్ (గల్ఫ్ ఆఫ్ మెక్సికో) పేరును మార్చాం. సరస్సు (ఓంటారియో) పేరును కూడా మార్చుకున్నాము. ఏదైనా నదికి కూడా అమెరికా పేరు పెట్టాలని ఎవరో సూచించారు. దాంతో పాటు సముద్రం పేరు మార్చాలని కూడా అన్నారు. ట్రంప్ సముద్రమని పిలిస్తే బాగుంటుందని నాకు అనిపించింది' అంటూ సరదాగా వ్యాఖ్యానించారు.

ఇటీవలే గల్ఫ్ ఆఫ్ మెక్సికో పేరును ట్రంప్ గల్ఫ్ ఆఫ్ అమెరికాగా మార్చిన విషయం తెలిసిందే. కెనడాతో సరిహద్దుగా ఉన్న ఓంటారియో సరస్సును కూడా అమెరికా సరస్సుగా మార్చేశారు. ట్రంప్ ఆదేశాల మేరకు గూగుల్ మ్యాప్స్‌లో లేక్ ఓంటారియో పేరు లేక్ అమెరికాగా మారింది.

అయితే, ఈ మార్పు కేవలం అమెరికన్ గూగుల్ మ్యాప్స్‌లో మాత్రమే కనిపిస్తుందని చెప్పింది. కెనడా వాసులకు మాత్రం లేక్ ఓంటారియోగానే ఉంటుందని పేర్కొంది. ఇతర దేశాల వారికి మాత్రం ఓంటారియో పేరు పక్కన లేక్ అమెరికా పేరు బ్రాకెట్స్‌లో కనిపిస్తుందని గూగుల్ ఒక ప్రకటనలో తెలిపింది.

ఒరెగాన్ లో వైభవంగా బతుకమ్మ,దసరా వేడుకలు

ఒరెగాన్ స్టేట్ పోర్ట్లాండ్ నగరం లో ఒరెగాన్ తెలంగాణ అసోసియేషన్ (ఓటా) ఆధ్వర్యం లో నిర్వహించిన బతుకమ్మ, దసరా వేడుకలు అత్యంత వైభవంగా , కన్నుల పండుగగా జరిగాయి. లో జరిగిన ఈ వేడుకలను ఓటా ప్రెసిడెంట్ శ్రీని అనుమాండ్ల జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. శనివారం రోజు జరిగిన ఈ వేడుకలకి పోర్ట్లాండ్ మెట్రో సిటీస్ నుండి పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు. ఈ వేడుకకి మహిళలు ,చిన్నారులు, ఆడపిల్లలు, యువతులు తెలుగు సాంప్రదాయ దుస్తుల్లో తెలుగుదనం ఉట్టి పడేలా ముస్తాబై రంగుల బతుకమ్మలతో వచ్చి బతుకమ్మ ఆట పాటల తో సందడి చేసారు.మొదటి సారి పురుషులు, మహిళలు, పిల్లలు కోలాటం ఆట లో ఎంతో హుషారుగా పాల్గొన్న వేడుకలు అంబరాన్నంటాయి. బతుకమ్మ నిమజ్జనం తర్వాత మహిళలు అందరు గౌరమ్మ, ప్రసాదం ని ఇచ్చి పుచ్చుకున్నారు. దసరా ఉత్సవాన్ని షమీ స్తోత్రం అందరితో పఠింప చేసి జమ్మి చెట్టుకి పూజ చేసి జమ్మి (బంగారం) ఇచ్చి పుచ్చికొని అలయ్ భలాయ్ చేసికున్నారు. బతుకమ్మ, రాఫెల్ డ్రా విజేతలకు టీడీఫ్ టీం బహుమతులని అందచేశారు. వేడుకల్లో పాల్గొన్న వారందరికీ రుచికరమైన భోజనం ని వడ్డించారు.ఈ వేడుకలలో పాల్గొన్న వారందరికీ శ్రీని అనుమాండ్ల ఓటా టీం తరుపున బతుకమ్మ, దసరా పండుగల శుభాకాంక్షలు తెలిపారు. పండుగలని వైభవోపేతంగా జరగడానికి సహకరించిన మహిళలకు అభినందనలు తెలిపారు. ఈ వేడుకల్ని ఘనంగా నిర్వహించడానికి సహాయం చేసిన స్పాన్సర్స్ అందరికి శ్రీని ప్రత్యక కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకలని అత్యంత అంగ రంగ వైభవవోపేతంగా జరిపి విజయవంతం అవటానికి



కృషి చేసిన ఓటా టీం, వాలంటీర్స్ -- సురేష్, శ్రీపాద్, భాస్కర్, రఘు.ఓ ,శ్రీని.+ , అరుణ్, ప్రదీప్, అజయ్, శ్రీకాంత్, నవీన్, రఘు.బి, జయ్, అభిరాం, వారి కుటుంబ సభ్యులకి ప్రత్యేక ప్రశంసలు తెలియ చేసారు. చివరగా వేడుకల్లో పాల్గొన్న పోర్ట్లాండ్ ఇండియన్ కమ్యూనిటికి, సహకారం చేసిన మిత్రులకి, శ్రేయలోభిలాషులకి ఓటా టీమ్ తరుపున అభినందనలు తెలిపారు.

జిల్లావ్యాప్తంగా రెడ్ క్రాస్ సేవలు విస్తృతపరచాలి

ములుగు , అక్టోబర్ 22 ములుగు జిల్లా వ్యాప్తంగా రెడ్ క్రాస్ సేవలు విస్తృత పరచాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క కోరారు. గురువారం ములుగు జిల్లా లో నూతనంగా ఎన్నికైన రెడ్ క్రాస్ పాలక మండలి సభ్యులు మంత్రి సీతక్కను మర్యాద పూర్వకంగా కలిశారు. ఆమె సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ప్రాంతంలో అనేక మారుమూల గ్రామాలు ఉన్నాయని ఆ గ్రామాల అభివృద్ధికి, పలు అంశాలపై అవగాహన కల్పిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహించాలని రెడ్ క్రాస్ సభ్యులకు సూచించారు. ప్రస్తుతఎల్ ని నో ప్రభావంతో ఏర్పడిన కరువు పరిస్థితులను ఎదుర్కోవడానికి ప్రజలను సన్నద్ధం చేయడానికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ విస్తృతంగా కృషి చేయాలని సూచించారు. ప్రస్తుతం విపత్కర పరిస్థితుల్లో ప్రజలు విద్యుత్తు, సాగు, తాగునీటి పొదుపు పై దృష్టి సారించె విధంగా,కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు రైతులు ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపేలా అవగాహన కల్పించాలని కోరారు.

జిల్లా కేంద్రంలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భవన నిర్మాణం కోసం అవసరమైన నిధులు కేటాయిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. వెంటనే భవన నిర్మాణం కోసం ప్రతిపాదనలను సిద్ధం చేయాలని పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ అధికారి లింగారెడ్డిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్



డాక్టర్ అలెం అప్పయ్య, వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీనివాస్, కార్యదర్శి కొట్టే రాజిరెడ్డి, కోశాధికారి శిరుప సతీష్ కుమార్, జిల్లా పాలక మండలి సభ్యులు గూడూరు మహిపాల్, కోగిల సారయ్య, రవితేజ, రామిడి కృష్ణారెడ్డి, ముక్కు సుబ్బారెడ్డి, చుంచు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

యాపిల్ మన ఆరోగ్యానికి నిజంగానే మేలు చేస్తుందా..

వైద్య నిపుణులు ఏమంటున్నారు..?

రోజూ ఒక యాపిల్ తింటే ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందనే మాట చాలాకాలంగా వినిపిస్తోంది. ఈ సామెతకు శాస్త్రీయ ఆధారాలు కూడా కొంతవరకు ఉన్నాయని అనేక పరిశోధనలు సూచిస్తున్నాయి. యాపిల్‌లో విటమిన్లు, ఖనిజాలు, పీచు, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉండటంతో శరీరానికి అవసరమైన అనేక పోషకాలు అందుతాయి. సమతుల ఆహారంలో భాగంగా యాపిల్‌ను తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ నుంచి గుండె ఆరోగ్యం వరకు పలు ప్రయోజనాలు పొందే అవకాశం ఉంటుంది. యాపిల్‌లో విటమిన్ సి, విటమిన్ కె, విటమిన్ బి6, రైబోఫ్లావిన్ వంటి విటమిన్లతోపాటు కాపర్, మెగ్నీషియం, పొటాషియం, మాంగనీస్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. అలాగే ఇందులో ఉండే పీచు పదార్థం రోజువారీ ఫైబర్ అవసరాలను తీర్చడంలో సహాయపడుతుంది.

జీర్ణసమస్యలకు, బరువు తగ్గేందుకు..యాపిల్‌లోని పీచు జీర్ణక్రియను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఇది పేగుల కదలికలను సక్రమంగా ఉంచి మలబద్ధకం వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉండేందుకు కూడా తోడ్పడుతుంది. బరువు తగ్గాలనుకునే వారికి కూడా యాపిల్ మంచి ఎంపికగా నిలుస్తుంది. ఇందులో ఉండే ఫైబర్ ఎక్కువసేపు కడుపు నిండిన భావనను కలిగించి ఆకలిని నియంత్రించడంలో సహాయపడుతుంది. దీంతో అతిగా తినే అలవాటు తగ్గే అవకాశం ఉంటుంది. మధుమేహం ఉన్నవారిలో రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో యాపిల్‌లోని పాలీఫెనాల్స్ కొంతవరకు సహాయపడతాయని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఇవి కార్బోహైడ్రేట్ల శోషణ వేగాన్ని తగ్గించడంలో, ఇన్సులిన్ పనితీరుకు మద్దతు ఇవ్వడంలో కీలకపాత్ర పోషిస్తాయని చెబుతున్నారు. అయితే మధుమేహం ఉన్నవారు యాపిల్‌ను కూడా పరిమిత మోతాదులో, వైద్యులు లేదా పోషకాహార నిపుణుల సూచనల మేరకు తీసుకోవడం మంచిది.

రక్తహీనత, గుండె ఆరోగ్యానికి..

రక్తహీనతతో బాధపడేవారికి కూడా యాపిల్ ప్రయోజనకరంగా ఉంటుంది. ఇందులో ఉండే ఐరన్ ఎర్ర రక్తకణాల ఉత్పత్తికి అవసరమైన పోషకాలలో ఒకటి. అయితే తీవ్రమైన రక్తహీనతను కేవలం యాపిల్‌తోనే నివారించడం సాధ్యం కాదు. ఇతర ఐరన్ అధికంగా ఉండే ఆహారాలతోపాటు అవసరమైతే వైద్య చికిత్స కూడా తీసుకోవాలి. యాపిల్ గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు, క్వెర్సెటిన్ వంటి ఫ్లేవనాయిడ్లు శరీరంలో వాపును తగ్గించడంలో, చెడు కొలెస్ట్రాల్ ఆక్సీకరణను నిరోధించడంలో సహాయపడుతుంది. దీంతో గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదం కొంతవరకు తగ్గే అవకాశం ఉంటుంది. యాపిల్ పేగుల్లో ఉండే మంచి బ్యాక్టీరియా పెరుగుదలకు తోడ్పడుతుంది. దీంతో జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగుపడటంతోపాటు శరీర జీవక్రియలు కూడా సక్రమంగా సాగేందుకు సహాయపడుతుంది. హానికరమైన పదార్థాలను శరీరం నుంచి బయటకు పంపడంలో కూడా ఇది దోహదపడుతుంది. తరచూ నీరసంగా అనిపించే వారికి యాపిల్ శక్తినిచ్చే పండ్లలో ఒకటిగా పరిగణిస్తారు. ఇందులోని పోషకాలు శరీరానికి శక్తిని అందించడంలో, కండరాల బలహీనతను తగ్గించడంలో కొంతవరకు సహాయపడతాయి. అనారోగ్యం నుంచి కోలుకుంటున్నవారికి



కూడా దీనిని సాధారణంగా ఆహారంలో చేర్చుతుంటారు.


కంటి ఆరోగ్యానికి, చర్మానికి..

యాపిల్‌లోని యాంటీ ఆక్సిడెంట్లు, ఫ్లేవనాయిడ్లు కంటి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ ప్రభావాన్ని తగ్గించి వయస్సు పెరుగుతున్న కొద్దీ వచ్చే కొన్ని కంటి సమస్యల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. చర్మ ఆరోగ్యానికి కూడా యాపిల్ ఉపయోగకరంగా ఉంటుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మ కణాలను రక్షించి ముడతలు, వృద్ధాప్య లక్షణాలు త్వరగా కనిపించకుండా చేయడంలో కొంతవరకు దోహదపడతాయి. అలాగే చర్మ కాంతిని కాపాడటానికి కూడా సహాయపడుతుంది. యాపిల్‌ను నమిలి తినడం వల్ల దంతాలు, చిగుళ్లు కొంతవరకు శుభ్రంగా ఉండేందుకు సహాయపడుతుంది. ఇందులోని ఫైబర్ నోటిలోని బ్యాక్టీరియా పెరుగుదలను తగ్గించడంలో కొంత ప్రయోజనం చేకూర్చుతుంది.

ఎల్‌డీఎల్ అంటే ఏమిటి..

ఇది శరీరంలో ఏం చేస్తుంది..

దీని స్థాయిలు తగ్గాలంటే ఏం చేయాలి..?



శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రణలో ఉండటం గుండె ఆరోగ్యానికి అత్యంత కీలకం. ముఖ్యంగా ఎల్‌డీఎల్ (లూ) లేదా చెడు కొలెస్ట్రాల్ అధికంగా పెరిగితే గుండెపోటు, పక్షవాతం వంటి గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదం రెట్టింపవుతుంది. సమతుల ఆహారం, క్రమం తప్పని వ్యాయామం, ఆరోగ్యకరమైన జీవనశైలి కొలెస్ట్రాల్‌ను నియంత్రించడంలో ప్రధాన పాత్ర పోషిస్తాయి. వీటితోపాటు కొన్ని ఆహార సప్లిమెంట్లు కూడా ఎల్‌డీఎల్ స్థాయిలను తగ్గించడంలో సహాయకారిగా ఉంటాయని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఇసబ్‌గోల్ (సైలియం హస్క్)లో కరిగే పీచు అధికంగా ఉంటుంది. ఇది పిత్తరస ఆమ్లాలతో కలిసి వాటిని శరీరం నుంచి బయటకు పంపడంలో సహాయపడుతుంది. పిత్తరసాల తయారీకి కొలెస్ట్రాల్ అవసరం కావడంతో కాలేయం రక్తంలోని ఎల్‌డీఎల్ కొలెస్ట్రాల్‌ను ఎక్కువగా వినియోగిస్తుంది. దీంతో ఎల్‌డీఎల్ స్థాయిలు కొంతవరకు తగ్గే అవకాశం ఉందని పరిశోధనలు సూచిస్తున్నాయి.

ప్లాంట్ స్టెరాల్స్..

ప్లాంట్ స్టెరాల్స్ మొక్కల్లో సహజంగా లభించే సమ్మేళనాలు. ఇవి కొలెస్ట్రాల్‌ను పోలి ఉండటంతో పేగుల్లో కొలెస్ట్రాల్ శోషణను తగ్గించడంలో సహాయపడతాయి. ఫలితంగా రక్తంలోకి చేరే కొలెస్ట్రాల్ పరిమాణం తగ్గి, కొన్ని సందర్భాల్లో ఎల్‌డీఎల్ స్థాయిలు 5 నుంచి 15 శాతం వరకు తగ్గే అవకాశం ఉంటుందని క్లినికల్ అధ్యయనాలు పేర్కొంటున్నాయి. ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్లు ఆరోగ్యకరమైన కొవ్వులు. ఇవి ఎల్‌డీఎల్ కంటే ట్రైగ్లిసరైడ్ల స్థాయిలను తగ్గించడంలో ఎక్కువ ప్రభావం చూపుతాయని పరిశోధనలు చెబుతున్నాయి. కాలేయంలో ట్రైగ్లిసరైడ్ల ఉత్పత్తిని తగ్గించి కొవ్వుల జీవక్రియను మెరుగుపరచడం ద్వారా గుండె ఆరోగ్యానికి మద్దతు ఇస్తాయి. వెల్లుల్లిలో ఉండే సల్ఫర్ సమ్మేళనాలు కొలెస్ట్రాల్ ఉత్పత్తి, కొవ్వుల ఆక్సీకరణ ప్రక్రియలపై ప్రభావం చూపుతాయని చెబుతున్నారు. కొన్ని అధ్యయనాల ప్రకారం వెల్లుల్లి సారం తీసుకోవడం వల్ల మొత్తం కొలెస్ట్రాల్, ఎల్‌డీఎల్ స్థాయిల్లో స్వల్ప తగ్గుదల కనిపిస్తుంది.

బరువు తగ్గేందుకు కఠినమైన డైట్‌లు, వ్యాయామాలు అవసరం లేదు..

బరువు తగ్గాలంటే కఠినమైన డైట్‌లు, గంటల తరబడి వ్యాయామం చేయాల్సిందేనని చాలామంది భావిస్తుంటారు. అయితే శరీరంలో మార్పు తీసుకురావడానికి రహస్యమేమీ లేదని, ప్రతిరోజూ ఒకే విధమైన ఆరోగ్యకరమైన అలవాట్లను క్రమం తప్పకుండా పాటించడమే అసలు విజయమని ఫిట్‌నెస్ నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా బరువు తగ్గి, మళ్లీ పెరగకుండా ఉండాలంటే తాత్కాలిక పరిష్కారాల కంటే దీర్ఘకాలం కొనసాగించగల జీవనశైలిని అలవాటు చేసుకోవడం ఎంతో ముఖ్యం. రోజుకు సుమారు నాలుగు లీటర్ల వరకు నీరు తాగడం వల్ల ఆకలి నియంత్రణలో ఉండటంతోపాటు జీర్ణక్రియ మెరుగుపడుతుంది. వ్యాయామ సమయంలో శరీర పనితీరు మెరుగుపడటమే కాకుండా చర్మ ఆరోగ్యానికి కూడా ఇది మేలు చేస్తుంది. అలాగే అనవసరంగా ఏదో ఒకటి తినాలనే కోరికను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది.



దిగువ శరీర భాగానికి..

ప్రతిరోజూ స్క్వాట్స్ వంటి దిగువ శరీర భాగానికి సంబంధించిన వ్యాయామాలు చేయడం వల్ల కాళ్ల కండరాలు బలపడతాయి. క్యాలరీలు ఖర్చవడంతోపాటు శరీర కదలికలు మెరుగుపడి స్టామినా కూడా పెరుగుతుంది. అయితే ఒకేసారి 200 స్క్వాట్స్ చేయడం ప్రతి ఒక్కరికీ సరిపోదు. శారీరక సామర్థ్యాన్ని బట్టి క్రమంగా సంఖ్యను పెంచుకోవడం సురక్షితం. రోజువారీ వ్యాయామంలో పుష్‌అప్స్ చేర్చడం వల్ల ఛాతీ, భుజాలు, చేతులు, కోర్ కండరాలు బలపడతాయి. కొత్తగా ప్రారంభించే వారు తక్కువ సంఖ్యతో మొదలుపెట్టి, శరీరం అలవాటు పడిన తర్వాత క్రమంగా పెంచడం మంచిది. కండరాల సంరక్షణకు, బరువు తగ్గే సమయంలో కండరాల నష్టం తగ్గించేందుకు ప్రోటీన్ కీలక పాత్ర పోషిస్తుంది. గుడ్లు, చికెన్ బ్రెస్ట్, పప్పులు, శనగలు, పెరుగు వంటి ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారాలను అవసరానికి అనుగుణంగా తీసుకోవడం వల్ల ఎక్కువసేపు కడుపు నిండిన భావన కలుగుతుంది. అయితే రోజూ ఎనిమిది గుడ్లు, 300 గ్రాముల చికెన్ ప్రతి ఒక్కరికీ అవసరం కాదు. వ్యక్తిగత ఆరోగ్యం, వయస్సు, శారీరక శ్రమను బట్టి ప్రోటీన్ అవసరం మారుతుంది.

ప్రాసెస్డ్ ఫుడ్స్ వద్దు..

చిప్స్, ఇతర అధికంగా ప్రాసెస్ చేసిన చిరుతిళ్లను తగ్గించడం వల్ల అనవసర క్యాలరీలు, ఉప్పు, అనారోగ్యకరమైన కొవ్వుల వినియోగం తగ్గుతుంది. దీంతో బరువు నియంత్రణతోపాటు శరీరంలో వాపు, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు తగ్గే అవకాశం ఉంటుంది. అల్లాన్ని ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల జీర్ణక్రియకు మేలు జరుగుతుంది. ఇందులో ఉండే సహజ పదార్థాలు వాపును తగ్గించడంలో, కొంతమందిలో ఆకలి నియంత్రణకు కూడా తోడ్పడతాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. రోజూ ఒక మధ్యస్థ పరిమాణంలో దానిమ్మ తీసుకోవడం వల్ల యాంటీ ఆక్సిడెంట్లు లభిస్తాయి. ఇవి కండరాల రికవరీ, గుండె ఆరోగ్యం, రక్తప్రసరణ మెరుగుపడటానికి తోడ్పడతాయి. బీట్‌రూట్‌లో ఉండే సహజ నైట్రేట్లు రక్తప్రసరణను మెరుగుపరచడంలో సహాయపడతాయి. దీంతో వ్యాయామ సామర్థ్యం, స్టామినా పెరగడానికి కొంత మద్దతు లభిస్తుంది.

వాకింగ్ ఎంతో మేలు..

రోజూ సుమారు ఏడు కిలోమీటర్లు నడవడం వంటి తక్కువ తీవ్రత కలిగిన వ్యాయామం క్యాలరీలు ఖర్చు చేయడంలో, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, జీర్ణక్రియకు, మానసిక ఆరోగ్యానికి ఉపయోగపడుతుంది. అయితే ప్రతి ఒక్కరూ ఒకేసారి అంత దూరం నడవాల్సిన అవసరం లేదు. తమ శారీరక సామర్థ్యానికి అనుగుణంగా దూరాన్ని క్రమంగా పెంచుకోవచ్చు.

మెదడుకు రోజులో 24 గంటలూ పనిచెప్పవద్దు..



రోజంతా పని చేసి, చేయాల్సిన పనులన్నీ పూర్తయ్యాక కూడా మనసుకు ప్రశాంతత లభ్యమవకుండా మరో పని వెతుక్కోవాలనిపిస్తుందా? ఖాళీగా కూర్చుంటే ఏదో తప్పు చేస్తున్నట్టుగా, సమయాన్ని వృథా చేస్తున్నట్టుగా అనిపిస్తుందా? ప్రస్తుతం చాలా మందిలో కనిపిస్తున్న ఈ భావన వెనుక మెదడు పనిచేసే విధానం, జీవనశైలి, ఉత్పాదకతపై ఏర్పడిన అభిప్రాయాలు ప్రధాన కారణాలని నిపుణులు చెబుతున్నారు. ఒక పని పూర్తి చేసిన ప్రతిసారీ మెదడు డోపమైన్ అనే రసాయనాన్ని విడుదల చేస్తుంది. ఇది సంతృప్తి, ప్రేరణ, విజయ భావనను కలిగిస్తుంది. టు-డూ లిస్ట్‌లో ఒక పని పూర్తయిందని గుర్తు పెట్టడం, ఈ-మెయిల్స్‌కు సమాధానం ఇవ్వడం, లక్ష్యాన్ని చేరుకోవడం వంటి ప్రతి చిన్న విజయంతో ఈ డోపమైన్ విడుదల అవుతుంది. దీంతో మెదడు మళ్లీ మళ్లీ అదే అనుభూతిని కోరుకోవడం ప్రారంభిస్తుంది. క్రమంగా ఎప్పుడూ బిజీగా ఉండటమే సహజంగా అనిపిస్తుంది. ఈ అలవాటు పెరిగే కొద్దీ చాలామంది తమ విలువను తాము చేసే పనితో ముడిపెట్టుకుంటారు.

శారీరక, మానసిక ఆరోగ్యంపై ప్రభావం..

ఎంత ఎక్కువ పని చేస్తే అంత ఎక్కువ విలువ ఉన్న వ్యక్తినే భావన ఏర్పడుతుంది. దీంతో విశ్రాంతి తీసుకుంటున్నప్పుడు లేదా ఏమీ చేయకుండా కూర్చున్నప్పుడు తాము పనికిరాని వారిలా ఉన్నామనే భావన కలుగుతుంది. విశ్రాంతి తీసుకోవడానికి తాము ఇంకా అర్హులు కాదని, ఇంకేదైనా పని చేయాల్సిందేనని అనిపిస్తుంది.

సెన్సిటివ్ టూత్‌పేస్ట్‌లను అందరూ ఉపయోగించకూడదా.. నిపుణులు ఏం చెబుతున్నారు..?



చల్లని ఐస్‌క్రీమ్, వేడి టీ లేదా కాఫీ, తీపి పదార్థాలు తిన్నప్పుడు దంతాలలో ఒక్కసారిగా నొప్పి లేదా జలదరింపు అనిపించడం చాలా మందికి ఎదురయ్యే సమస్య. ఇలాంటి దంతాల సున్నితత్వాన్ని తగ్గించేందుకు చాలామంది ప్రత్యేకంగా తయారుచేసిన సెన్సిటివ్ టూత్‌పేస్ట్‌లను ఉపయోగిస్తున్నారు. ఇవి సాధారణంగా సురక్షితమైనవే అయినప్పటికీ, కొన్ని ప్రత్యేక ఆరోగ్య పరిస్థితులు ఉన్నవారు వాటి వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. సెన్సిటివ్ టూత్‌పేస్ట్‌లలో సాధారణంగా పొటాషియం నైట్రేట్ అనే పదార్థం ఉంటుంది. ఇది దంతాలలో బయటపడిన నరాల స్పందనను తగ్గించి, చల్లని, వేడి లేదా తీపి పదార్థాలు తిన్నప్పుడు కలిగే నొప్పిని తగ్గించడంలో సహాయపడుతుంది. అందువల్ల దంతాల సున్నితత్వంతో బాధపడేవారికి ఇది ఉపశమనం అందిస్తుంది.

పొటాషియం స్థాయిలు పెరిగితే..

పొటాషియం శరీరానికి అత్యంత అవసరమైన ఖనిజం. ముఖ్యంగా గుండె సాధారణ లయలో కొట్టుకోవడం, కండరాలు సక్రమంగా పనిచేయడం వంటి కీలక ప్రక్రియల్లో ఇది ముఖ్య పాత్ర పోషిస్తుంది. అయితే శరీరంలో పొటాషియం స్థాయిలు అవసరానికి మించి పెరిగితే గుండె విద్యుత్ వ్యవస్థపై ప్రభావం చూపి గుండె లయలో అసమానతలు ఏర్పడే ప్రమాదం ఉంటుంది. తీవ్రమైన పరిస్థితుల్లో ఇది గుండె సంబంధిత సంక్లిష్టతలకు కూడా దారితీస్తుంది.

అయితే ఈ విషయం విన్నంత మాత్రాన సెన్సిటివ్ టూత్‌పేస్ట్‌లు ప్రమాదకరమని భావించాల్సిన అవసరం లేదు. సాధారణంగా టూత్‌పేస్ట్‌ను బ్రష్ చేసిన తర్వాత ఉమ్మేస్తారు. దానిని మింగరు కాబట్టి శరీరంలోకి చేరే పొటాషియం పరిమాణం చాలా స్వల్పంగా ఉంటుంది. అందువల్ల ఆరోగ్యంగా ఉన్న చాలా మందికి ఇవి ప్రమాదాన్ని కలిగించే అవకాశం తక్కువ.

ఎముకల ఆరోగ్యం కోసం క్యాల్షియం మాత్రమే కాదు..

ఎముకల ఆరోగ్యం వయసు పెరిగే కొద్దీ మాత్రమే ప్రభావితమవుతుందని చాలామంది భావిస్తారు. అయితే నిపుణుల అభిప్రాయం ప్రకారం రోజువారీ జీవనశైలి, ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ వంటి అంశాలు కూడా ఎముకల బలంపై కీలక ప్రభావం చూపుతాయి. ప్రతిరోజూ పాటించే కొన్ని మంచి అలవాట్లు ఎముకల సాంద్రతను పెంచి, భవిష్యత్తులో ఎముకలు బలహీనపడే ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. విటమిన్ డి శరీరంలో కాల్షియం, ఫాస్ఫరస్ వంటి ఖనిజాల శోషణకు ఎంతో అవసరం. ఈ రెండు ఖనిజాలు ఎముకల నిర్మాణం, దృఢత్వానికి కీలకం. విటమిన్ డి లోపిస్తే రక్తంలో కాల్షియం స్థాయిని నిలబెట్టేందుకు శరీరం ఎముకల్లోని కాల్షియాన్ని ఉపయోగించడం ప్రారంభిస్తుంది. దీంతో కాలక్రమేణా ఎముకలు బలహీనపడే అవకాశం ఉంటుంది. అందువల్ల తగినంత సూర్యరశ్మి పొందడం, అవసరమైనప్పుడు విటమిన్ డి ఉన్న ఆహారం లేదా వైద్యుల సూచన మేరకు సప్లిమెంట్లు తీసుకోవడం మంచిది। ప్రస్తుతం దేశంలో ఉన్నత విద్య, ఉద్యోగ



అవకాశాలు, ఆర్థిక స్వావలంబన, ఆలస్య వివాహాలు వంటి కారణాల వల్ల చాలా మంది మహిళలు 30 ఏళ్ల తర్వాత గర్భం దాల్చాలని నిర్ణయించుకుంటున్నారు.

అప్పుడు అక్కాతమ్ముళ్ళుగా... ఇప్పుడు వైరి వర్గాలుగా!



ఈ దీపావళికి టాలీవుడ్‌లో అనువాద చిత్రాల సందడి నెలకొననుంది. నవంబర్ 5న 'రామాయణ', నవంబర్ 6న 'మహాశక్తి', 'సీన్', 'నాన్న కుట్టి' చిత్రాలు తెలుగులో విడుదల కానున్నాయి. స్ట్రయిట్ తెలుగు సినిమాగా కిరణ్ అబ్బవరం నిర్మించిన 'హతః' ప్రేక్షకుల ముందుకు రానుంది.ఈసారి టాలీవుడ్ లో దీపావళి సందడి అంతా అనువాద చిత్రాలదే అనుకోవాలి! ఎందుకంటే నవంబర్ 5న హిందీలో రూపుదిద్దుకున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'రామాయణ' వివిధ భారతీయ భాషల్లో విడుదల కాబోతోంది. సాయిపల్లవి, రణబీర్ కపూర్ సీతారాములుగా నటించిన ఈ సినిమాలో యశ్ రావణాసుడిగా నటించాడు. అంతేకాదు... ఆయన ఆ సినిమా నిర్మాణ భాగస్వామి కూడా.చిత్రం ఏమంటే ఇటీవల వచ్చిన 'టాక్సిక్'లో యశ్ కు సోదరిగా నటించిన నయనతార నటించిన 'మహాశక్తి' తమిళ అనువాద చిత్రం కూడా ఇదే పండగకు వస్తోంది. కాకపోతే ఒక రోజు తర్వాత! సుందర్ సి. దర్శకత్వంలో రూపుదిద్దుకున్న ఈ సినిమాలో నయనతారతో పాటు రెజీనా కసాండ్రా, దునియా విజయ్, యోగిబాబు, అజయ్ ఘోష్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. 'రామాయణ' చిత్రాన్ని దిల్ రాజు విడుదల చేస్తుంటే... 'మహాశక్తి' మూవీని మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ రిలీజ్ చేయబోతోంది. ఈ సినిమా నవంబర్ 6న విడుదల అవుతోంది.'రామాయణ, మహాశక్తి' అనువాద చిత్రాలతో పాటు సూర్య నటించిన తమిళ చిత్రం 'సీన్' కూడా దీపావళికే వస్తోంది. ఈ సినిమా నవంబర్ 6న విడుదల అవుతోంది. మలయాళ దర్శకుడు జీతూ మాధవన్ తెరకెక్కించిన 'సీన్'లో నజ్రియా నజీమ్ హీరోయిన్. ఈ యాక్షన్ కామెడీ మూవీని సూర్యకు చెందిన 2డీ ఎంటర్ టైన్ మెంట్స్ సంస్థ నిర్మిస్తోంది. ఇక అదే రోజున విజయ్ ఆంటోని తమిళ మూవీ 'నాన్న కుట్టి' సైతం తెలుగులో విడుదల కాబోతోంది. ఈ రకంగా ఒక హిందీ డబ్బింగ్ సినిమాతో పాటు మూడు తమిళ అనువాద చిత్రాలు దీపావళి కానుకగా తెలుగులో వస్తున్నాయి.

అయితే ఇప్పటికి తెలుగులో దీపావళికి వస్తున్న స్ట్రయిట్ మూవీ కిరణ్ అబ్బవరం నిర్మించిన 'హతః' మాత్రమే! రెహమాన్, కుష్మ, తనూజ పుట్టుస్వామి, నమ్రిత ఎంవీ ప్రధాన పాత్రలు పోషించిన ఈ సినిమాకు అనుష్ గోరక్ డైరెక్టర్. మరి రాబోయే రోజుల్లో ఇంకేమైనా సినిమాను ఈ పండగకు వస్తాయేమో చూడాలి!

ఎన్టీఆర్‌తో సినిమానా...

కథ తీసుకెళ్తే కొడతాడంటూ విశ్వక్ సేన్ కామెంట్స్

యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్‌కు టాలీవుడ్ యంగ్ హీరో విశ్వక్ సేన్ వీరాభిమాని అనే విషయం తెలిసిందే. తారక్ నటన, డ్యాన్స్, డైలాగ్ డెలివరీ తనకు ఎంతో ఇష్టమని, ఆయనను స్ఫూర్తిగా తీసుకున్నానని విశ్వక్ పలు సందర్భాల్లో వెల్లడించారు. అటు ఎన్టీఆర్ కూడా తన అభిమాన హీరో విశ్వక్ సేన్‌కు అండగా నిలుస్తూ ఆయన సినిమాల కార్యక్రమాలకు హాజరయ్యారు. ఈ నేపథ్యంలో భవిష్యత్తులో ఎన్టీఆర్‌ను తన దర్శకత్వంలో తెరకెక్కించే అవకాశం ఉందా? అనే ప్రశ్నకు విశ్వక్ ఇచ్చిన సమాధానం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.విశ్వక్ సేన్ హీరోగానే కాకుండా దర్శకుడిగానూ తన ప్రతిభను నిరూపించుకున్నారు. 'ఫలక్‌నుమా దాస్', 'దాస్ కా ధమ్కీ' వంటి సినిమాలకు దర్శకత్వం వహించారు. ప్రస్తుతం తన స్వీయ దర్శకత్వంలో 'కల్ట్' అనే చిత్రాన్ని రూపొందించారు. ఈ సినిమా ప్రచార కార్యక్రమాల్లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయనకు, ఎన్టీఆర్‌తో సినిమా చేసే అవకాశం గురించి ప్రశ్న ఎదురైంది. దీనికి విశ్వక్ సరదాగా స్పందించారు. ఒక వేదికపై ఎన్టీఆర్ తనతో దర్శకత్వం చేయొద్దని చెప్పిన విషయాన్ని గుర్తుచేసుకున్నారు. తాను తారక్ దగ్గరకు కథ తీసుకెళ్తే.. 'ముందు నటనపై దృష్టి పెట్టు' అని అంటాడని, సరదాగా తనను కొట్టినా కొడతాడని నవ్వుతూ వ్యాఖ్యానించారు. విశ్వక్ చేసిన ఈ వ్యాఖ్యలు అభిమానుల్లో ఆసక్తిని పెంచుతున్నాయి.విశ్వక్ సేన్ తన తాజా చిత్రం 'కల్ట్'లో పోలీస్ అధికారిగా కనిపించనున్నారు. ఈ పాత్రను ఒకవేళ తాను చేయకపోతే తన మొదటి ఎంపిక జూనియర్ ఎన్టీఆర్‌నే అని ఆయన వెల్లడించారు. ఆ పాత్రకు తారక్ ఎంతో బాగా సరిపోతారని అభిప్రాయపడ్డారు. దీంతో ఎన్టీఆర్‌పై విశ్వక్‌కు ఉన్న అభిమానం మరోసారి స్పష్టమైంది. 'కల్ట్' చిత్రాన్ని భారతదేశపు తొలి స్లాషర్ సినిమాగా చిత్రబృందం ప్రచారం చేస్తోంది. ఇప్పటికే ఈ సినిమా ట్రైలర్ విడుదలైంది. అక్టోబర్ 30న ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు మేకర్స్ సిద్ధమవుతున్నారు. కాగా, విశ్వక్ సేన్ త్వరలో వరుసగా మూడు సినిమాలతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. 'కల్ట్'తో పాటు 'ఈ నగరానికి ఏమైంది రిపీట్', 'లెగసీ' చిత్రాలు కూడా విడుదలకు సిద్ధమవుతున్నాయి. తాను వరుసగా సినిమాలు చేస్తున్నానని చెప్పి ప్రేక్షకులపై దాడి చేయడం లేదని సరదాగా అన్నారు.





స్త్రీల రాజ్యమేలుతున్న పెన్నూరు గడ్డపై పవర్ వార్..

కీర్తి సురేష్ 'అక్క' ట్రైలర్ అదుర్స్!

ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్ తెరకెక్కించిన క్రైమ్ డ్రామా సిరీస్ 'అక్క' ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. నేషనల్ అవార్డు గ్రహీత కీర్తి సురేష్, టాలెంటెడ్ నటి రాధికా ఆప్టే ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ సిరీస్‌పై ప్రేక్షకుల్లో ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. వైఆర్ఎఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మించిన ఈ సిరీస్‌కు ధర్మరాజ్ శెట్టి రచన, దర్శకత్వం వహించారు. పూర్తిగా మహిళల చేతుల్లో సాగే ఒక విభిన్న రాజ్యాన్ని, వారి మధ్య జరిగే పవర్ పాలిటిక్స్‌ను ఈ సిరీస్‌లో ఆవిష్కరించనున్నారు. అక్టోబర్ 30 నుంచి ఈ సిరీస్ నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానుంది.ట్రైలర్ చూస్తుంటే.. పెన్నూరు అనే కల్పిత రాజ్యంలో గత 800 ఏళ్లుగా కేవలం మహిళలదే పూర్తి ఆధిపత్యం. ఇక్కడ కుటుంబాలు, వ్యాపారాలు అన్నీ మహిళల కంట్రోల్‌లోనే ఉంటాయి. కుటుంబంలో అత్యున్నత అధికారం చెలాయించే మహిళను 'అక్క' అని పిలుస్తారు. ప్రేమకు, పెళ్లికి సంబంధించి ఈ సమాజం కొన్ని ప్రత్యేకమైన నిబంధనలను పాటిస్తుంది. అయితే, రుద్ర (రాధికా ఆప్టే) రాకతో ఈ వ్యవస్థలో ఒక్కసారిగా మార్పులు చోటు చేసుకుంటాయి. రుద్ర అంచనాలు, ఆమె ఆశయాలు భవాని (కీర్తి సురేష్)తో తీవ్ర ఘర్షణకు దారితీస్తాయి. ఈ ఇద్దరు బలమైన మహిళల మధ్య జరిగే ఆధిపత్య పోరు, వంశాచారాన్ని కాపాడుకునే ప్రయత్నం వంటి అంశాల చుట్టూ ఈ కథ తిరుగుతుంది.





రణబాలి' గ్రాండ్ సక్సెస్ ఈవెంట్‌కు ముహూర్తం ఫిక్స్.. ఎక్కడంటే?

టాలీవుడ్ రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ, నేషనల్ క్రష్ రష్మిక మందన్నా జంటగా నటించిన చిత్రం 'రణబాలి'. దర్శకుడు రాహుల్ సాంకృత్యాన్ తెరకెక్కించిన ఈ సినిమా దసరా కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. నిజ జీవిత సంఘటనల ఆధారంగా రూపొందిన ఈ చిత్రం ప్రేక్షకులను ఆకట్టుకుంటూ ముందుకు సాగుతోంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం అభిమానులకు మరో ఆసక్తికరమైన వార్తను అందించింది. సినిమా విజయాన్ని పురస్కరించుకుని నిర్వహించనున్న గ్రాండ్ సక్సెస్ ఈవెంట్‌కు వేదిక, సమయాన్ని ఖరారు చేసింది.'రణబాలి' గ్రాండ్ సక్సెస్ ఈవెంట్‌ను అనంతపురం జిల్లాలోని రాప్తాడు సమీపంలో ఉన్న హార్మోని సిటీలో నిర్వహించ నున్నారు. అక్టోబర్ 23న సాయంత్రం 5 గంటల నుంచి ఈ వేడుక ప్రారంభం కానుంది. ఈ మేరకు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. సినిమా విజయాన్ని అభిమానులతో కలిసి జరుపుకునేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలుస్తోంది. విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నా జంటగా నటించిన ఈ సినిమాపై విడుదలకు ముందు నుంచే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. వీరిద్దరి జోడీకి ఉన్న క్రేజ్‌తో పాటు, దర్శకుడు రాహుల్ సాంకృత్యాన్ ఎంచుకున్న కథాంశం కూడా సినిమాపై ఆసక్తిని పెంచింది. దసరా సందర్భంగా విడుదలైన ఈ చిత్రం ప్రేక్షకుల నుంచి మంచి స్పందనను అందుకుంటూ ముందుకు సాగుతోంది.సినిమా విజయోత్సవ వేడుకను అనంతపురంలో నిర్వహిం చనున్నట్లు ప్రకటించడంతో విజయ్ దేవరకొండ అభిమానుల్లో ఉత్సాహం నెలకొంది.

పెళ్లిపీటలు ఎక్కబోతున్న 'హనుమాన్' హీరో తేజ సజ్జ..

ఉదయ్‌పూర్‌లో డెస్టినేషన్ వెడ్డింగ్!



టాలీవుడ్ యంగ్ హీరో, 'హనుమాన్' సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న తేజ సజ్జ త్వరలో వివాహ బంధంలోకి అడుగుపెట్టనున్నారు. ఈ వార్తను స్వయంగా ఆయనే ధృవీకరించారు. తన పెళ్లికి సంబంధించిన ఆసక్తికర విషయాలను అభిమానులతో పంచుకున్నారు. రాజస్థాన్‌లోని చారిత్రాత్మక నగరమైన ఉదయ్‌పూర్‌లో ఈ ఏడాది డిసెంబర్‌లో తన వివాహం అత్యంత నిరాడంబరంగా జరగనుందని తేజ సజ్జ వెల్లడించారు.ఈ వివాహం పూర్తిగా పెద్దలు కుదిర్చిన వివాహం అని తేజ స్పష్టం చేశారు. తన తల్లిదండ్రులే ఈ సంబంధం నిశ్చయించారని తెలిపారు. డిసెంబర్‌లో జరగబోయే పెళ్లి వేడుకకు ముందు, నవంబర్ నెలలో నిశ్చితార్థ వేడుకను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. తన వ్యక్తిగత జీవితాన్ని ఎప్పుడూ మీడియా కంటికి దూరంగా, అత్యంత గోప్యంగా ఉంచాలని కోరుకునే తేజ సజ్జ.. ఈ పెళ్లి వేడుకను కూడా కేవలం కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలోనే జరపాలని నిర్ణయించుకున్నారు. ఉదయ్‌పూర్‌లో డెస్టినేషన్ వెడ్డింగ్ ముగిసిన తర్వాత, హైదరాబాద్‌లో టాలీవుడ్ ప్రముఖులు, స్నేహితుల కోసం ప్రత్యేకంగా ఒక ఘనమైన రిసెప్షన్ పార్టీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.